జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :222 | పేజీలు 8 | వెల : 5 | శుక్రవారం 25 ఏప్రిల్ 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక




వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్లాక్ & వైట్ పేజి |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



## రాజకీయాల్లో మంచి సంప్రాదాయం ఉండాలి

**కూటమి నేతల తీరుపై బొత్స మండిపాటు**

విశాఖపట్నం: ఏపీలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించడం కరెక్ట్ కాదని మండిపడ్డారు ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ. రాజకీయాల్లో ఇటువంటి సాంప్రదాయం మంచిది కాదని హితవు పలికారు. కూటమి నేతలు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారని అన్నారు. ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తాజాగా విశాఖలో వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ.. కశ్మీర్‌లో తీవ్రవాదుల కాల్పులు కారణంగా 26 మంది చనిపోవడం బాధాకరం. మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు చనిపోవడం దురదృష్టకరం. వారి కుటు-ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల ఆర్థిక మూలాల మీద దెబ్బ కొడతామని కూటమి నేతలు బెదిరించారు. నేనెప్పుడూ ఇటు-వంటి రాజకీయాలను చూడలేదు. రాజకీయాల్లో ఇటు-వంటి సాంప్రదాయం మంచిది కాదు. వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్ల కోసం ప్రత్యేక విమానాలను ఏర్పాటు- చేశారు. 11 నెలల మేయర్ పదవి కోసం అవిశ్వాస తీర్మానం పెట్టారు. ఈ 11 నెలల కాలంలో ఏం చేస్తారో ప్రజలకు చెబుదాం. ఎన్ని ప్రలోభాలు పెట్టినా మెజార్టీ కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీతోనే ఉన్నారు. వారందరినీ అభినందిస్తున్నాను అంటూ వ్యాఖ్యలు చేశారు.

# రియల్ టైమ్‌గవర్నెన్స్ ముఖ్యం

### ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లోనూ మానవీయ కోణం

### రెండురోజుల వర్క్‌షాపులో సిఎం చంద్రబాబునాయుడు



అమరావతి: మానవీయకోణంలో పాలనలో ఏఐ వినియోగించడం ముఖ్యంఅని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు.. పాలనలో ఏఐ వినియోగించినా మానవీయకోణం ముఖ్యమని స్పష్టం చేశారు.. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు.

సచివాలయంలో రెండు రోజులపాటు- జరగనున్న ఏఐ వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ.. ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైనా ఉన్నతాధికారులకు మార్గనిర్దేశర చేశారు. ఈ వర్క్‌షాప్‌నకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీశాఖ మాజీ సెక్రెటరీ చంద్రశేఖర్ సహా పలువురు నిపుణులు హాజరయ్యారు.

గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన -టె-క్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై చర్చించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పౌర సేవల్లో -టె-క్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, ఫలితాలను పరిశీలించారు. ఏయే విభాగాల్లో ఎలాంటి సాంకేతికత వాడొచ్చు. ప్రస్తుత సమాచారం ఆధారంగా సేవలను ఎలా విస్తృత పరచవచ్చు అనే అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. పాలనలో ఏఐ వినియోగించినా.. మానవీయ కోణం ముఖ్యమని సీఎం అన్నారు. -టె-క్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవలు అందిస్తామన్నారు. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తూ త్వరలో 'డేటా లేక్' ఏర్పాటు చేస్తామన్నారు. భూ రికార్డుల డిజిటలైజేషన్ వేగంగా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఈ వర్క్‌షాప్ రెండు రోజుల పాటు జరగనుంది. టెక్నాలజీ వినియోగంతో రియల్-టైమ్‌లో సేవల డెలివరీ చేయవచ్చు అని.. స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత ఇస్తాం.. త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు- చేయనున్నట్టు వెల్లడించారు..పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని పేర్కొన్నారు.. ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాలి.. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని స్పష్టం చేశారు.. రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు- చేయడంపై దృష్టి పెట్టాం అన్నారు. ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామన్నారు.. వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్న సీఎం చంద్రబాబు.. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని తెలిపారు.. ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలన్నారు.



2వ

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం

గ్రామస్వరాజ్యం కోసం గాంధీ కలలను నిజం చేశాం

ఉద్యమ కలలను సాకారం చేసిన కెసిఆర్

ఎక్స్‌లో పోస్ట్ చేసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



2వ



2వ

## రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

డైవర్షన్ పాలిటిక్స్‌లో ఆరితేరారు

అవినీతి మితిమీరిపోయింది

అప్పనంగా విశాఖలో భూముల పందేరం

తెగువ చూపిన వైఎస్సార్ కార్యకర్తలకు సెల్యూట్

బాబు సింగిల్ డిజిట్‌కు రాక తప్పదు

ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ కీలక వ్యాఖ్యలు

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

వారిటపట్ల కనికరం చూపడంలో అర్థం లేదు

అమాయకులను పొట్టన పెట్టుకున్న వారిని వదలకూడదు

మధుసూధనరావు కుటుంబానికి పవన్ కళ్యాణ్ ఓదార్పు



2వ

## హైదరాబాద్‌లో వరుస ఈవెంట్స్

**నిఘా హెచ్చరికలతో భద్రత కట్టుదిట్టం**




హైదరాబాద్: కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో మరిన్ని దాడులు జరిగే అవకాశం ఉందని కేంద్ర నిఘావర్గాల హెచ్చరికతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. నిఘా హెచ్చరికలతో పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ లో ప్రతిష్టాత్మకమైన ఈవెంట్లు ఉన్న తరుణంలా సెక్యూరిటీని అలర్ చేసింది. ఏప్రిల్ 25, 26 తేదీల్లో భారత్ సమ్మిట్, మే 7 నుంచి మిస్ వరల్డ్-2025 ఈవెంట్లు ఉండటంతో పోలీసు వర్గాలు పటిష్టమైన నిఘా ఏర్పాటు- చేస్తున్నారు.

భారత్ సమ్మిట్ లో జాతీయ, అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరమైన అంశాలపై చర్చ జరగనుంది. ఈ సమ్మిట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సహా వంద దేశాల నుంచి దాదాపు 400 మంది హాజరయ్యే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా మిస్ వరల్డ్ పోటీ-లకు 140 దేశాల నుంచి కం-టె-స్టెంట్స్ హాజరవుతారు. ఇవన్నీ అత్యంత ప్రతిష్టాత్మక కార్యక్రమాలు కావడంతో పోలీస్ యంత్రాంగానికి సవాల్ గా మారింది. ఈ కార్యక్రమాలకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగా హెచ్ఐసీసీ, సైబరాబాద్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు-చేయనున్నారు. కశ్మీర్ పహల్గాం ఉగ్రదాడి జరిగిన తరుణంలో దేశ వ్యాప్తంగా మరిన్ని ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందన్న కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికలతో రాష్ట్ర పోలీసులు అప్రమత్తం అయ్యింది.

దీంతో కౌంటర్ ఇంటెలిజెన్స్ సహా అన్ని విభాగాలు అప్రమత్తం అయ్యాయి. హైదరాబాద్ సహా దేశంలో ఉగ్రవాద ప్రభావిత రాష్ట్రాలు మరింత అప్రమత్తంగా ఉండాలన్న హెచ్చరికలు జారీ చేసిన క్రమంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకంగా మానిటరింగ్ చేస్తోంది.

## కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం



2వ

భద్రతా వైఫల్యం పేరుతో రాజకీయ పాకులాట

కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ బిజెపి లక్ష్మణ్



2వ

## స్కూటీలు..తులం బంగారం ఏమాయె

ప్రజలు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

వరంగల్ పర్యటనలో కవిత విమర్శలు

తెలంగాణ తలపై కాలేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు.

# నరమేథం సృష్టించిన వారిని వదలబోం

**వారికి అండదండగా ఉన్న వారినీ వదలం**

**ప్రపంచదేశాలకు అర్థమయ్యేలా మోడీ హెచ్చరిక**

పాట్నా,ఏప్రిల్24(ఆర్ఎన్ఎ): కాశ్మీర్‌లో నరమేథం సృష్టించిన ముష్కరులను, వారికి అండగానిలిచిన వారిని వదిలి పెట్టబోమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచ దేశాలకు భారత్ హెచ్చరిక అర్థం అయ్యేలా ఇంగ్లీష్‌లో కూడా మాట్లాడారు.ప్రధాని నరేంద్ర మోదీ సాధారణంగా హిందీలో ప్రసంగిస్తుంటారు. అంతర్జాతీయ వేదికలపైనా ఇదే భాషలో భారత వైఖరిని స్పష్టం చేస్తుంటారు. కానీ, నేడు బిహార్‌లో నిర్వహించిన ఓ సభలో మాత్రం అరుదైన రీతిలో ఒక్కసారిగా తన ప్రసంగాన్ని హిందీ నుంచి ఆంగ్లంలోకి మార్చారు. పహల్గాం ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. ఇంగ్లీష్‌లోనూ హెచ్చరించడం గమనార్హం. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన బలమైన సందేశాన్ని ప్రపంచ దేశాలకు సూటిగా చేరవేసేందుకు ఆంగ్లంలో ప్రసంగించినట్లు- తెలుస్తోంది. ఇండియా విల్ ఐడెంటిఫై, ట్రాక్ అండ్ పనిష్ ఎవ్రీ టెర్రరిస్ట్ అండ్ దేర్ బ్యాకర్స్' అంటూ ప్రధాని మోదీ ఆంగ్లంలో స్పష్టం చేశారు. బిహార్ గడ్డ నుంచి యావత్ ప్రపంచానికి ఒక విషయం స్పష్టం చేస్తున్నా. ఉగ్రవాదులను, వారికి అండగా నిలిచేవారిని భూమిపై ఎక్కడున్నా సరే వెంటాడతాం. ఉగ్రవాదంతో దేశ స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. ఉగ్రవాదాన్ని శిక్షించకుండా వదిలిపెట్టబోం. బాధితులకు న్యాయం చేకూరేలా అన్ని విధాలా ప్రయత్నిస్తాం. ఈ విషయమై దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని అంటూ ప్రధాని మోదీ ఇంగ్లీష్‌లో పేర్కొన్నారు. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మోదీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు అని పేర్కొన్నారు.



# రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోందని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు.. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారని వైఎస్ జగన్ పేర్కొన్నారు. ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు. చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యం లేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి. ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు– ఖరీదు చేసే భూములిస్తున్నారు.



ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖపట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500– 2000 వేల కోట్లు– ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు. లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు–. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు
పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వడం, అందులో 8శాతం కమిషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడని అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు. జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు–.. ఇంకోరోజు ఐపీఎస్ అధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు చేస్తున్నారని మండిపడ్డారు. కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదన్నారు. ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నానని వైఎస్ జగన్ అన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో అవినీతి విరుచుకుపడిందని, ప్రజలపై భారం పెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థల్ని దెబ్బతీశారని జగన్ విమర్శించారు. చంద్రబాబు ప్రభుత్వంలో 4 లక్షల పింఛన్లు తీయించారని, ప్రభుత్వ విద్యా వ్యవస్థను పూర్తిగా దిగజార్చారని జగన్ విమర్శించారు. జగన్ హయాంలో డైరెక్ట్ బెనిఫిట్ ద్వారా నేరుగా ఖాతాల్లోకి డబ్బులు వెళ్లేవని గుర్తుచేశారు. వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసిన జగన్, 'జగన్ 2.0లో ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానఅని స్పష్టం చేశారు. చంద్రబాబునాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ప్రజలు మోసాన్ని గుర్తించి ఆయనను సింగిల్ డిజిట్‌కు పరిమితం చేస్తారని జగన్ హెచ్చరించారు.

## కాశ్మీర్ ఘటనపై కాంగ్రెస్ తీరు బాధాకరం

హైదరాబాద్:ఉగ్రదాడిపై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు బాధాకరమని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ భద్రతా వ్యవస్థ వైఫల్యాన్ని చూపించేందుకు ప్రయత్నిస్తూ రాజకీయ లబ్ధి కోసం మాట్లాడుతుందన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో
మాట్లాడిన లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాజాగా జరిగిన కాంగ్రెస్ నేతలు సమావేశంలో దాడి ఘటనను పొలిటికల్ ఈవెంట్‌లా మార్చే ప్రయత్నం చేశారని ఆయన ఆరోపించారు. భద్రతా సమస్యపై అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు కాంగ్రెస్ పూనుకుంటోందని విమర్శించారు. కాగా, కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పట్ల ఉన్న ప్రేమ కొత్తది కాదని, ఇప్పటికే మన రాష్ట్రానికి చెందిన కొందరు కాంగ్రెస్ నేతలు పాకిస్తాన్‌ను ప్రేమిస్తున్నారని అన్నారు. అలాంటి నేతలకు భారత భద్రతపై మాట్లాడే అర్హత లేదని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ నేతలు హిందువులపై దాడులను నెపంగా చూపించి 'సాఫ్రాన్ టెర్రరిజం' అంటూ మాట్లాడినవాళ్లే.. ఇప్పుడేమిటో 'ఇస్లామిక్ టెర్రరిజం', 'జిహాదీ టెర్రరిజం' అనే పదాలను ఉపయోగించేందుకు కూడా భయపడుతున్నారని విమర్శించారు. రాబర్ట్ వాద్రా చేసిన వ్యాఖ్యలు ఉగ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ అతని వ్యాఖ్యలపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కావాల్సినప్పుడు మాట్లాడే బీఆర్ఎస్ పార్టీ ఈ విషయంలో మాత్రం నోరు మెదపకపోవడమేమిటని ఆయన అన్నారు. మజ్లిస్ పార్టీకి మద్దతు ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఇలా చేస్తుందా అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ట్విట్టర్ లో చురుగ్గా ఉండే కేటీఆర్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్‌కు సహకరించారని అన్నారు. చివరగా కాంగ్రెస్ చౌకబారు రాజకీయాలు మానుకోవాలని, దేశ భద్రత వంటి సున్నిత అంశాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు.

## ఉగ్రవాదులను నిర్దాక్షిణ్యంగా ఏరిపారేయాలి

నెల్లూరు: ఉగ్రవాదుల ఏరివేతలో కనికరం ఉండరాదని, వారిని క్షమించరాదని డిప్యూటి సిం పవన్ కళ్యాణ్ అన్నారు. వారికి మతం,మానవ్తంవ లేదన్నారు. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన మధుసూదనరావుకు డిప్యూటీ–సీఎం పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. గురువారం కావలి చేరుకున్న పవన్.. నేరుగా మధుసూదనరావు ఇంటికి వెళ్లి.. ఆయన పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆపై కుటుంబసభ్యులను పరామర్శించారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. కాశ్మీర్‌లో కిరాతకంగా తూటాలు పేలిస్తే, దేశ వ్యాప్తంగా మధుసూదనరావుకు నివాళులర్పించారన్నారు. ఈ సంఘటనను కుటుంబ సభ్యులు ఇంకా నమ్మలేకపోతున్నారని తెలిపారు. వారితో మాట్లాడినప్పుడు... ఆయన భార్య, పిల్లలు ఏం జరిగింది.. ఎలా జరిగిందో చెప్పారన్నారు. వాళ్లు చెబుతుంటే తనకే పేగులు మెలబెట్టినట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ధర్మాన్ని ఆచరిస్తారని తెలుసుకుని హతమార్చారంటే ఎంతటి దారుణమని మండిపడ్డారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే నిర్దాక్షిణ్యంగా ఏరేయాలి, మనకి కనికరం ఎక్కువైపోయింది అని అన్నారు. తాను మాట్లాడలేక పోతున్నానని.. రేపో, ఎల్లుండో మంగళగిరిలో ప్రెస్‌మీట్ పెట్టి అన్ని వివరిస్తానని తెలిపారు. శుక్రవారం వైజాగ్ కూడా వెళుతున్నానని చెప్పారు. ఎంత శాడిస్టికల్‌గా, మెతడాలికల్‌గా, కోల్డ్ బ్లెడెడ్‌గా చంపేశారన్నారు. కాశ్మీర్ రెండేళ్లుగా ప్రశాంతంగా ఉందనే ఇంతటి దారుణానికి, కిరాతకానికి పాల్పడ్డారని మండిపడ్డారు. సమ్మర్‌లో షూటింగ్ కోసం కాశ్మీర్‌కు చాలా సార్లు వెళ్లానని.. అక్కడ పరిస్థితులు తనకు తెలుసన్నారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా నిర్దాక్షిణ్యంగా ఏరేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. పవన్ వెంట మంత్రులు ఆనం, నాదెండ్ల, సత్యకుమార్, ఎమ్మెల్యేలు కావ్యా కృష్ణారెడ్డి, సోమిరెడ్డి, ఆర్ఎస్ఎస్ జాతీయనేత మధుకర్ ఉన్నారు.కాగా.. జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రమూకల దాడిలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మధుసూదన్‌రావు ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో సాఫ్ట్‌వేర్‌గా స్థిరపడ్డ మధుసూదన్ ఫ్యామిలీతో కలిసి పహల్గామ్ విహారాయత్రకు వెళ్లారు.
అయితే ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో అతడు మృతిచెందాడు. బుధవారం రాత్రి మధుసూదన్ మృతదేహాన్ని చెన్నై ఎయిర్‌పోర్టుకు.. అక్కడి నుంచి రోడ్డు మార్గాన నెల్లూరు జిల్లా కావలికి తీసుకొచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు కన్నీమున్నీరుగా విలపించారు. ఇక పెహల్గామ్ ఉగ్రదాడిలో మరో ఏపీ వాసి కూడా ప్రాణాలు కోల్పోయాడు. విశాఖకు చెందిన రిటైర్డ్ బ్యాంక్ ఉద్యోగి చంద్రమౌళి ఉగ్రమూకల దాడిలో మృతిచెందాడు.

## స్కూటీలు..తులం బంగారం ఏమాయె

వరంగల్: వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గుర్తు చేసారు. వరంగల్ జిల్లాలో ఆమె పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. ఇక ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆడపిల్లల్ని మోసం చేసిందని.. స్కూటీలు ఇస్తామని విద్యార్థులు మోసం చేసారని అన్నారు. అలాగే బంగారం ఇస్తామని చెప్పి మహిళలను మోసం చేసారని తెలిపారు. ఇలా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలంటే మహిళలు సభకు పెద్ద ఎత్తున హాజరు కావాలన్నారు.
తెలంగాణ తలపై కాలేశ్వరం నిర్మించి రైతన్నకు మరోసారి ఇచ్చిన కేసీఆర్ కు మద్దతుగా రైతన్నలు పెద్ద ఎత్తున సభలో పాల్గొనలన్నారు. అప్పుడు కాంగ్రెస్ పార్టీలో 12 మంది చనిపోతే ఒత్తిడి మేరకు మాత్రమే తెలంగాణ ఇచ్చిందని, ఇప్పుడు అదే కాంగ్రెస్ పార్టీ మళ్లీ మోసం చేస్తుంది కుట్రలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఆ కుట్రలన్నిటిని పటాపంచలు చేయాలంటే ఈ సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు. కేసీఆర్ మహిళలకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించే లాగా రిజర్వేషన్ తీసుకువచ్చిన ఘనత ఉందని, ఎల్కతుర్తి సభలో ప్రత్యేక మహిళా గ్యాలరీలను ఏర్పాటు– చేస్తున్నమని, సభకు వచ్చే మహిళలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకుంటామని అవ్విడా తెలిపారు. కాంగ్రెస్ నాయకుల్లారా ఖబర్దార్.. ప్రజలకు నీ మోసం ఏంటో తెలిసిపోయిందని, 16 నెలల్లోనే మీరు ఏమి చేయలేరని తెలంగాణ ప్రజలకు తేలిపోయిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నాయకుల్లారా అవాకలు చెవాకులు పేలుస్తున్నారు. మా సభలో పల్లీలు, బఠానీలు అమ్ముకునే అంత మంది కూడా మీరు ఉండరు. అవాకులు, చివాకులు పేలిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. రూపాంతరం చెందడం అనేది సర్వసాధారణం.. టీ–ఆర్ఎస్ బీఆర్ఎస్ గా రూపాంతరం మాత్రమే చెందింది.. పార్టీ మారలేదని ఆవిడ మాట్లాడారు.

## తెలంగాణలో ముదురుతున్న ఎండలు

### సాధారణం కంటే పెరగనున్న ఉష్ణోగ్రతలు



హైదరాబాద్ తెలంగాణలో రానున్న రెండు రోజుల్లో ఎండల తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2–3 డిగ్రీలు ఎక్కువగా ఉండే వీలుందని వెల్లడించింది. ఇవాళ, రేపు ఉత్తర తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా వడగాల్పులు వీచే అవకాశముందని పేర్కొంది. చాలా జిల్లాల్లో రాత్రిపూట వేడి వాతావరణం మరింత ఎక్కువగా ఉండనుందని తెలిపింది. ఉత్తర, దక్షిణ ఉపరితల ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్ర, శనివారాల్లో కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే వీలుందని పేర్కొంది. గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశముందని వెల్లడించింది.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలన స్వర్ణయుగం




హైదరాబాద్: తన పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఉద్యమ నినాదాలను నిజం చేశారని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను కూడా సాకారం చేశారని చెప్పారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా కేటీఆర్.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన పల్లె ప్రగతిని గుర్తుచేస్తూ తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. ఆ పోస్టులో కేటీఆర్.. 'పదేళ్ల పాలనలో ఉద్యమ నినాదాలను నిజం చేయడమేగాక గ్రామస్వరాజ్యం కోసం జాతిపిత మహాత్ముడు కన్న కలలను కూడా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేశారు. ఇవాళ జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరుపుకుంటు–న్న వేళ.. పల్లెసీమలే దేశానికి పట్టు–గొమ్మలన్న మహాత్మా గాంధీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పాలనలో ప్రాణం పోసిన 'పల్లెప్రగతి'ని గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. సమైక్య పాలనలో దశాబ్దాలపాటు– దగాపడ్డ పల్లెలను దర్జాగా కాలర్ ఎగరేసుకునే స్థాయికి తీర్చిదిద్దిన సందర్భాలు అపూర్వం. అనితర సాధ్యం.' అని పేర్కొన్నారు. సమస్యల సుడిగుండంలో విలవిలలాడిన ప్రతి పల్లె నాడు సకల సౌకర్యాల హరివి÷–లలైంది. కేసీఆర్ సంకల్పంతో ప్రతి పల్లెసీమ ప్రగతిసీమగా మారింది. ప్రతి పల్లెలో డంప్ యార్డు తప్ప.. చెత్త కంపు లేని స్థితి వచ్చింది. కూలిపోయే స్థితి ఉన్న ఖాళీ ఇండ్ల కిరికిరి నుంచి పొంగిపొర్లే మురికి కాలువల శుభ్రత వరకూ ప్రతి సమస్యకు పదేళ్ల పాలనలో శాశ్వత పరిష్కారం దొరికింది. కలుషిత నీటి కలకలం లేకుండా, సీజనల్ రోగాల చింతలేకుండా సాగిన పంచాయతీల ప్రస్థానం గ్రామ స్వరాజ్యంలో ఓ స్వర్ణయుగం.' అని కేటీఆర్ రాసుకొచ్చారు. పచ్చదనానికి కొదవ లేకుండా, నిధులకు కొరత లేకుండా, విధులకు ఆటంకం లేకుండా, ప్రతి ఊరును మెరుగైన జీవనానికి మారుపేరుగా మార్చింది కేసీఆర్ విజనే. దేశంలో 3 శాతం జనాభా ఉన్న తెలంగాణ, పల్లెప్రగతిలో 30 శాతం అవార్డులను గెలుచుకోవడం పల్లె ప్రగతిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరి విజయం. నాడు పదేళ్లపాటు– మురిసిన పల్లె, కాంగ్రెస్ పాలనలో నేడు మళ్లీ కన్నీరు పెడుతోంది. కాంగ్రెస్ పాలనలో గ్రామస్వరాజ్యం పూర్తిగా గాడితప్పింది. ఏడాదిన్నర గడిచినా స్థానిక సంస్థలకు ఎన్నికలు లేవు. 15వ ఆర్థిక సంఘం నిధులు లేవు. గ్రామాల్లో కనీస వసతులు లేవు. పల్లె ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు దిక్కు లేవు.' అని కేటీ–ఆర్ నేటి దుస్థితిని వివరించారు.
చివరికి రాష్ట్రంలో పంచాయతీ సిబ్బందికి వేతనాలు లేవు. ఉపాధి హామీ కూలీలకు పనిదినాలు లేవు. మాజీ సర్పంచ్‌ల బిల్లులకే మోక్షం లేదు. దేశంలోనే ఆదర్శ గ్రామాలకు చిరునామాగా నిలిచిన తెలంగాణ పల్లెలు అధ్వాన పరిస్థితులకు అడ్రస్‌గా మారడం అత్యంత బాధాకరం. ఢిల్లీ పార్టీలను నమ్మిన పాపానికి
పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిన తీరును తెలంగాణ పల్లె ప్రజలు గమనిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉండి తీవ్ర అన్యాయం చేస్తున్న బీజేపీకి, పచ్చని పల్లెలను సంక్షోభంలోకి నెట్టిన కాంగ్రెస్ పార్టీకి జనం కర్రుకాల్చి వాతపెడుతరని హెచ్చరించారు.

## గ్రామాలు స్వయం ప్రతిపత్తి సాధించాలి



అమరావతి: గ్రామాలు స్వయం ప్రతిపత్తి గల వ్యవస్థలుగా ఏర్పడాలని గాంధీజీ చెప్పేవారని, తాను నగరాల్లో ఉన్నా.. పల్లెల్లో ఉండాలనే కోరిక ఉండేదని డిప్యూటీ సీఎం, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. పల్లెల అభివృద్ధి ఎంతో కీలకం అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీలకు ఇచ్చిన నిధులు వాటికే ఖర్చు చేయాలని చెప్పానని.. అలాగే అమలు చేస్తున్నానని అన్నారు. ఈ విషయంలో తనకు సహాయ సహకారాలు అందిస్తున్న శశిభూషణ్, కృష్ణ తేజ , ఇతర అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవ సభ గురువారం అమరావతి లోని సికె కన్వెన్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిని చూపిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శనను తిలకించారు. గ్రామాల్లో రోడ్లు, మంచినీరు, మౌలిక వసతుల కల్పన వంటి పురోగతిని పవన్‌కు అధికారులు వివరించారు. అంతకుముందు కార్యక్రమంలో పహెల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ అందరూ మౌనం పాటించారు. అనంతరం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పాటు– అయిన సందర్భంగా తాను పంచాయతీ రాజ్ శాఖను ఇష్టంగా ఎంచుకున్నానని చెప్పారు. నేడు గ్రామాల్లో రోడ్లు, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించడంలో కీలక పాత్ర వారిదేనన్నారు. ఈ అభివృద్ధి పనులకోసం నగలు తాకట్టు– పెట్టి పనులు చేశారని, నిధులు రావడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. దీని వల్ల కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వలేక పోయామన్నారు. త్వరలో నిధులు వస్తాయని... అందరికీ బిల్లులు చెల్లిస్తామని పవన్ కళ్యాణ్ భరోసా ఇస్తున్నామన్నారు. పంచాయతీల వ్యవస్థ బలోపేతం చేయడం కోసం తొలుత అధ్యయనం చేశానని, సిఫార్సులు, డబ్బులు లేకుండా బదిలీ ఉండదనే అభిప్రాయం ఉందన్నారు. ఎవరూ పైరవీలు చేయవద్దని తన పేషీ నుంచి ఆదేశాలు స్పష్టంగా ఇచ్చానని చెప్పారు. ఈసారి అన్ని స్థాయిల్లో అవినీతి లేకుండా బదిలీలు జరిగాయన్నారు. తాను సమర్థవంతంగా పని చేసే అధికారులను వెతికి పట్టు–కున్నానని, గతంలో నిర్లక్ష్యానికి గురి కాబడిన వారిని గుర్తించి ప్రతిభ ఆధారంగా పోస్టింగ్ ఇచ్చానని చెప్పారు. తనకు అనేక రూపాల్లో సిఫార్సులు వచ్చినా తాను నిబంధనల ప్రకారం వెళతానని చెప్పి అమలు చేశానన్నారు. కొన్ని గ్రామాలు వర్గ పోరు, కులాలపోరు వల్ల నష్టపోయాయని, కూటమికి చెందిన సర్పంచ్‌లు లేకపోయినా.. మేము ప్రజలకోసం ఆలోచన చేశామన్నారు. పంచాయతీ సర్పంచ్, ఎంపిటిసి, జడ్పీటీసీ, ఎంపిపిలకు ఇచ్చే మర్యాద, గౌరవం ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించి, వారి నిధులు కూడా మళ్లించిందని, రూ. 1120 కోట్లు మన ప్రభుత్వం వచ్చాక పంచాయతీల అభివృద్ధికి వినియోగించామని పవన్ చెప్పారు. 100 నుంచి పది వేలు, 250 నుంచి 25 వేలు పంచాయతీల కు పెంచామన్నారు. ఉపాధి హామీ పథకంలో కూలీ అనే పదం వాడకూడదన్నారు. గ్రామాల అభివృద్ధికి
వాడే శ్రామికులు అంటే బాగుంటు–ందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు కూడా దీనిపై ఆలోచన చేయాలని, నరేగా శ్రామికులు గానే ఇక నుంచి అందరూ పిలవాలని, ఉపాధి శ్రామికులకు వంద రోజుల పనికల్పించామన్నారు. గ్రామ సభల ద్వారా ప్రజల అవసరాలను గుర్తించి పనులు చేశామని, రూ. 10,690 కోట్లు– తొమ్మిది నెలల పాలనలో ఖర్చు చేసి గ్రామాలు అభివృద్ధి చేశామన్నారు. రూ. 1005 కోట్లతో గిరిజన ప్రాంతాలలో అభివృద్ధి చేశామన్నారు. ఏపీ అభివృద్ధిలో పంచాయతీ రాజ్ శాఖ పని తీరు చాలా కీలకమని, ఉద్యోగులు, సిబ్బందికి మేము ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో మోదీ, చంద్రబాబు నాయకత్వంలో మన ఎపి 24వ స్థానం నుంచి రెండో స్థానంలోకి వచ్చిందన్నారు. చిత్తశుద్ధితో పని చేస్తే మంచి ఫలితాలు ఉంటాయ నేందుకు ఇదే నిదర్శనమన్నారు. గ్రామాల్లో కలప మొక్కలు పెంచాలని నిర్ణయించామని, ఎపిలో నాలుగో వంతు ఉన్న దేశాల్లో కలప ప్రధాన ఆదాయ వనరుగా ఉందన్నారు. ఏపిలో కూడా కలప పెంచి ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలన్నారు. గ్రామాల్లో ఉష్ణోగ్రతలు తగ్గించడంతో పాటు–, ఆదాయం కూడా వస్తుందని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అందరూ ఈ దిశగా ఆలోచన చేయాలని సూచించారు. స్వర్ణంధ్ర, ఆత్మ నిర్భర్ భారత్ సాధించేలా అందరూ కలిసి నడవాలని పిలుపిచ్చారు. చాలా ప్రాంతాల్లో పాఠశాలలకు ఆట స్థలాలు లేవని, రైల్వే కోడూరులో ఒక గ్రామంలో ఆట స్థలం కొని ఇవ్వాల్సి వచ్చిందన్నారు. చాలా గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, గ్రామాల్లో అసలు ఎంత భూమి ఉంది... ఎవరెవరు స్వాధీనం చేసుకున్నారో తేల్చలని అధికారులకు సూచించారు. ఎటు–వంటి రాజకీయ పక్షాల అడ్డంకులు ఉన్నా తనకు చెప్పాలన్నారు. అన్ని గ్రామాల్లో స్థలాల వివరాలు తనకు అందించాలి పవన్ కళ్యాణ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ధరణితో రైతులకు తీవ్ర నష్టం

సిద్దిపేట: గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగిందని.. అలాంటి తప్పులు మళ్లీ జరగొద్దనే రైతులకు సులభంగా అర్థమయ్యే రీతిలో భూ భారతి తీసుకొచ్చామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగానే భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. గురువారం సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి అంటేనే ఆత్మగౌరవం. అలాంటి భూమి వివాదాల్లో ఉండకుండా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టం తీసుకొచ్చామని, రైతులకు భూ భారతి ఎంతగానో ఉపయోగ పడుతోందన్నారు. ధరణిలో 30 లక్షల మంది భూ సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యలు భూ భారతి ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుందని.. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ భూ సేకరణ సమయంలో కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటామని భరోసా కల్పించారు.
భూ భారతి చట్టాన్ని అందరి ఆమోదంతోనే అమలు చేశామని మంత్రి అన్నారు. కొంతమంది వీఆర్వోలు కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రికి రాత్రి వీఆర్వో వ్యవస్థను రద్దు చేశారన్నారు. త్వరలో రెవిన్యూ వ్యవస్థలో జీపీఏ వ్యవస్థను తీసుకొస్తామని అన్నారు. కొత్త చట్టం తీసుకొస్తే ప్రజలకు ఉపయోగపడాలి కాని భారంగా మారకూడదన్నారు. గత ప్రభుత్వంలో కబ్జా చేసిన ప్రభుత్వ భూములను.. అక్రమ పట్టాలను రద్దు చేస్తామన్నారు. భూభారతిపై రైతులు అవగాహన కల్పించేందుకే అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని.. భూభారతి చట్టంలో తహశీల్దార్ నుంచి సీసీఎల్ఏ స్థాయి వరకు సమస్యలు పరిష్కరించేందుకు వెసులుబాటు కల్పిస్తామన్నారు. భూమి రిజిస్ట్రేషన్ కు ముందు తప్పనిసరిగా భూ సర్వే చేసి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుదని.. భూభారతి పోర్టల్ లో అన్ని సమస్యలకు స్వయంగా దరఖాస్తు చేసుకునేలా రూపొందించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నామని, ఒక్క రూపాయి ఫీజు లేకుండా భూ సమస్యలను పరిష్కరిస్తామని.., అధికారులనే క్షేత్రస్థాయికి పంపిస్తున్నామన్నారు. నెలాఖరులోగా నాలుగు మండలాల్లో అన్ని వివరాలు సేకరించి, జూన్ 2న పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నా రు. మే1వ తేదీ నుంచి మరో 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకుని భూభారతిని అమలు చేస్తామన్నారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సూచనలు వస్తే నియమనిబంధనల్లో మార్పులు, చేర్పులు చేస్తామన్నారు. గత ప్రభుత్వం అనాలోచనతో 2020 ధరణి చట్టాన్ని తీసుకొచ్చి... ప్రజలకు అనేక ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ధరణి చట్టాన్ని తీసుకొచ్చిన మూడేళ్ల వరకు నియమ నిబంధనలు రూపొందించలేదని... విధివిధానాలు స్పష్టంగా తెలియజేయలేదని.. కేసీఆర్ నోట ఏది వస్తే ఆ మాట ప్రకారమే నడుచుకుందన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందుల నుంచి విముక్తి చేసేందుకు ఇందిరమ్మ రాజ్యంలో 2025లో భూభారతి చట్టాన్ని తెచ్చామన్నారు. అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా తప్పులు చేస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.



# నల్లచెరువు కట్ట సుందరీకరణకు ప్రత్యేక చర్యలు.

**ఉదయం న్యూస్ వనపర్తి.**

అహల్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులకు ఆదేశాలు.వనపర్తి పట్టణం నల్ల చెరువు సుందరీకరణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.గురువారం అయన నల్ల చెరువు కట్టపై ఉదయపు నడక చేపట్టారు.కట్ట పై ఉన్న పట్టణ వాసులతో అయన మాట్లాడారు.నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ లోని యువకులతో, చిన్నారులతో మాట్లాడారు.కట్టపై ఉన్న చెట్లను తొలగించి పూలచెట్లను నాట్టాలని సూచించారు.కిరణం దుకాణ్ దారులతో ముచటించారు.చిరువ్యాపారులతో మాట్లాడారు.నల్లచెరువు కట్టను పూర్తి స్థాయిలో సుందరీకరణ చేస్తామని MLA పేర్కొన్నారు. కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు
.

# రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఎస్ ఎస్ సి 2025 పరీక్షల ఫలితాలలో ఆళ్లగడ్డ టౌన్ లోని విశ్వశాంతి హై స్కూల్ విశ్వశాంతి హై స్కూల్ లో విద్యార్థి అచ్చుకట్ల మహమ్మద్ ఆదిల్ 596 మార్కులతో రాష్ట్రస్థాయి 5వ ర్యాంకు సాధించి విజేతగా నిలిచిన సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థికి అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ జ్ఞాపికను మొదటిసారిగా నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో వెళ్లి జిల్లా విద్యాశాఖ అధికారి గారు పి జనార్దన్ రెడ్డి సార్ గారికి చేతుల మీదుగా అపుస్మ జ్ఞాపికను బహుమతి ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి గారు పి జనార్దన్ రెడ్డి సార్ గారు విశ్వశాంతి హై స్కూల్ కరస్పాండెంట్ సి శ్రీనాథ్ రెడ్డి గారిని మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు విద్యార్థి మహమ్మద్ ఆదిల్ శుభాకాంక్షలు అభినందలు తెలుపుతూ భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి అనుకున్న లక్ష్యాన్ని సంకల్పాన్ని సాధించి ఉన్నత స్థాయిలో రాణించి ఆళ్లగడ్డకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని రావాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అపుస్మ ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా మరియు విశ్వశాంతి హై స్కూల్ ఉపాధ్యాయుడు కె సునీల్ కుమార్ మరియు ఎస్ కే ఆర్ ఎన్ జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ ఏ మహబూబ్ బాషా పాల్గొన్నారు

# హమాలి కార్మికుల నియామకంలో ఎండి ఫరూక్ చేతివాటం: సిఐటియు

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**




ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ నంద్యాల గోడౌన్ లో అదనంగా హమాలీ కార్మికులను పనిలోకి తీసుకోవడంలో రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతివాటం చూపించారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎల్లయ్య అన్నారు. గురువారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ నందు నిరసన తెలియజేశారు.
ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, సిఐటియు జిల్లా నాయకులు వై.బి. వెంకటేశ్వర్లు, డివైఎఫ్ఐ నాయకులు మధు శేఖర్ లు మాట్లాడుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసి ఖాళీగా ఉన్న 36 మంది హమాలిలు కార్మికులను తీసుకునేందుకు నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని, నోటిఫికేషన్ విడుదలైన వెంటనే స్థానికులైన అనేక మంది నిరుద్యోగులు పని కావాలని ఇప్పటికే పనులు చేస్తూ కోల్పోయిన హమాలీలు కూడా దాదాపు 170 మంది పైగా అప్లై చేసుకున్నారని వారు అన్నారు. అయితే మంత్రి ఫరూక్ హమాలి పని కోసం లక్షలలో చేతివాటం చూపించి ఎలాంటి ఇంటర్వ్యూ లేకుండా తీసుకోవడంలో సరైంది కాదన్నారు. ఎక్కడైనా కార్మికులకు పని కల్పించాలంటే కార్మికులకు పని జరుగుతుందా ఏమేరకు అవకాశం ఉందో కార్మికులతో చర్చించి అవసరమైన కార్మికులను తీసుకోవాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసిన మంత్రి ఫరూక్ చెప్పాడనే ఉద్దేశంతో ఎలాంటి ఇంటర్వ్యూ నిర్వహించకుండా సంతకాలు చేయించి జిల్లా అధికారులు ఏమాత్రం సరైన క్రమంలో ఎంపిక జరగకపోవడంతో నోరు మెదపకుండా ఉండడంలో ఏంటని వారు ప్రశ్నించారు. అప్లై చేసుకున్న వారి పరిస్థితి ఏమిటని స్థానికులకే అవకాశం కల్పించాలని ఒకపక్క అధికారులు చెబుతున్న స్థానికులుగా ఉన్న వెంకటేశ్వరపురం, ఉడుమాల్పూపురం, నంద్యాల ప్రాంత ప్రజలకు అతి తక్కువ కేటాయించి ఎవరైతే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇచ్చి ఉంటారో వారికి మాత్రమే ఎలాంటి ఇంటర్వ్యూ లేకుండా డైరెక్ట్ గా పనిలో చేర్పించుకునేందుకు అవకాశం కల్పించారని దీనిపైన సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు హుస్సేన్, సుబ్బయ్య, రాముడు, రాజబాబు, రమణ, అంకాలు, ప్రసాద్, శీను, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పతీగతో లాభాలు...

**ఉదయం న్యూస్**

రోజూ ఉదయం లేక సాయంతం ఆహారానికి అరగంట ముందు ఒక్కతిప్పతీగ ఆకును శుభ్రంగా కడిగి కొద్ది కొద్దిగా నమిలితింటూవుంటే 15 నుండి 30 రోజుల్లో అధికరక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం, దగ్గు, ఉబ్బసం, పాత జ్వరాలు, చర్మంపై గుల్లలు, పుండ్లు,గాయాలు,అతికొవ్వు,మూత్రావయవాలలో రాళ్ళు, మూత్రనాళంలో పుండ్లు,లీవర్ పెరుగుదల, ప్లీహాభివృద్ధి, సకల వాత నొప్పులు మొదలైన అనేక రకాల దీర్ఘకాలిక వ్యాధులు కూడా అదుపులోకి వస్తాయి..

# ఉగ్రవాదుల దాడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి పలువురు మంత్రివర్గ సహచరులతో నిర్వహించిన సమావేశం ఉగ్రవాదుల దాడులను ఖండించింది.
ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు ఇతర ప్రతినిధులతో జరిగిన సమావేశం ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# వక్ఫ్ బోర్డు సవరణ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



వక్ఫ్ బోర్డు సవరణ పేరుతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నల్ల చట్టాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందని ఆ చట్టాన్ని ఎటువంటి పరిస్థితిలో ముస్లిం మైనార్టీలు ఒప్పుకోరని ప్రజాసంఘాలు, కుల సంఘాలు, ఉలమాల సంఘాలు,రాజకీయ నేతలు పేర్కొన్నారు. ఈరోజు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద సవరణ బిల్లుపై భారీ నిరసన ర్యాలీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైసిపి నాయకులు భూమా కిషోర్ రెడ్డి చాగలమర్రి బాబూలాల్, సిరివెళ్ల ఎంపీపీ వసీం, సిరివెళ్ల నుండి కాంగ్రెస్ మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. చాగలమర్రి, సిరివెళ్ల మండలాల నుండి భారీ సంఖ్యలో ముస్లిం సోదరులతో పాటు సెక్యులర్ వాదులు వైసిపి, కాంగ్రెస్ పార్టీ , సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూమా కిషోర్ రెడ్డి, షేక్ బాబూలాల్, ఎంపీపీ వసీం తదితర నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో ఉన్న టిడిపి ప్రభుత్వం ముస్లింలకు ద్రోహం చేస్తూ సవరణ బిల్లుకు సహకరించిందని అన్నారు. ముస్లింల ఓట్లతో గద్దెనక్కి ఈరోజు ముస్లింల ను ఇబ్బంది పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం తెస్తున్న చట్టాలకు మద్దతు తెలుపుతూ తమ పబ్బం గడుపుకుంటున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష, అఖిలభారత రజక సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, హ్యూమన్ రైట్స్ సంఘం నాయకుడు కాజీ గౌస్, ఉలమాల సంఘం నాయకులు రఫిక్ మౌలానా, వికలాంగుల సంక్షేమ సంఘం నాయకుడు బజారి మరియదాస్, వైసిపి నాయకులు, సిపిఐ సిపిఎం పార్టీ వారు, మాల మహానాడు, ఎస్ డి పి ఐ పార్టీ వారు, ఆవాస్ కమిటీ వారు జమాత్, ఉలుమా కమిటీ నాయకులు, చాగలమర్రి ప్రభుత్వ ఖాజీ పెద్ద సంఖ్యలో ముస్లిం మరియు సెక్యులర్ వాదులు పాల్గొన్నారు.. కాగా ర్యాలీ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ పట్టణ సీఐ యుగంధర్ ఎస్సై నగీన, ఎస్సై జయప్ప పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.. ర్యాలీ చేసుకుంటూ వెళ్లి ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దారు బ్రహ్మానికి నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

# భూభారతి చట్టంతో భూసమస్యలు పరిష్కారం

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రైతులకు ఉచిత న్యాయ సేవలుఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు ఏటా భూ రికార్డుల ఆధునీకరణ.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు.నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.. పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం మ్యాపు, పొందుపరుస్తామని వివరించారు.
ఈ చట్టం లో నివాస స్థలాలు, గ్రామకంఠం, ఆబాది స్థలాలు, వ్యవసాయేతర భూముల వివరాలను కూడా పొందుపరుస్తున్నట్లు పేర్కొన్నారు.
ఎవరైనా మోసపూరితంగా ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ, ఆబాది భూములు, అసైన్డ్ భూములు పొందితే విచారించి వాటిని రద్దు చేసే అధికారం అధికారులకు ఉంటుందని స్పష్టం చేశారు. తమ భూ సమస్యలు పరిష్కరించాలని అప్పీలు చేసుకున్న రైతులకు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి తమ భూములపై పూర్తి హక్కులు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు.
అదనపు కలెక్టర్ రెవిన్యూ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదని.. నూతన చట్టంతో కిందిస్థాయి అధికారులకు కూడా అధికారాలు ఇచ్చారని తెలిపారు.
ఏవైనా భూసమస్యలు ఉంటే తహసీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని రైతులకు సూచించారు. సాధ్యమైనంత త్వరగా దరఖాస్తులను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
కరీంనగర్, హుజురాబాద్ ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు మాట్లాడుతూ చట్టంలోని వివిధ రకాల సెక్షన్లను వివరించారు. సాదా బైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు.
అంతకుముందు కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.




**కార్పొరేట్ కాలేజీలు వద్దనీ - వనపర్తి లో గవర్నమెంట్ కాలేజీలు, మరియు ఇతర ప్రవేట్ కాలేజీలు ముద్దనీ.**

**ఉదయం న్యూస్ వనపర్తి.**

వనపర్తి లో గవర్నమెంట్ కాలేజీల తో పాటు అత్యుత్తమ విద్యను అందించే ప్రైవేట్ కాలేజీలు ఉన్నాయి కనుక %న్ణ% లోని కార్పొరేట్ కాలేజీలు వద్దనీ ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు.అఖిలపక్ష ఐక్యవేదిక వారోత్సవాలలో భాగంగా ఈ వారం విద్యా వారోత్సవాలు చేస్తూ, వనపర్తి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ కాలేజీలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులు వనపర్తికి గర్వకారణం అయినారనీ . వారిని సన్మానించడం మన బాధ్యతనీ, గవర్నమెంట్ మరియు విజ్ఞాన్, సి.వి రామన్ జూనియర్ కాలేజీలలో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే స్కూళ్లకు కాలేజీలకు లక్షలు లక్షలు పెట్టి హైదరాబాదులో కార్పొరేట్ కాలేజ్ లలో డబ్బులు తగులేసుకుంటున్న తల్లిదండ్రులకు మనవి. అవే డబ్బులు మిగిల్చుకొని ఇంజనీరింగ్ మరియు మెడికల్ కాలేజీలకు పెట్టవచ్చని ఉన్నతమైన చదువులు చదువుకుంటారని ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సివి రామన్ విజ్ఞాన్ మరియు గవర్నమెంట్ కాలేజీల అధ్యాపకులు, మేనేజ్మెంట్, అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు సతీష్ యాదవ్, వెంకటేశ్వర్లు, కొత్త గొల్ల శంకర్, గౌనికాడి యాదయ్య, బొడ్డుపల్లి సతీష్, శివకుమార్, పుట్టపాక బాలు, పాషా, రాము, తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు మరింత బాధ్యతను పెంచుతాయి జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**



పదోన్నతులు జీవన శైలిని మార్చే విధంగా ఉత్సాహాన్ని కలిగిస్తాయి నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలి ఏఎస్సై నుండి ఎస్సైగా కానిస్టేబుల్ నుండి హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన (2) పోలీసులను అభినందించి పదోన్నతి చిహ్నాన్ని అలంకరించిన ఎస్పీ.పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న ఖిలాఘనపూర్ పోలీస్‌స్టేషన్ ఏఎస్సై, ఎం,సుధాకర్, ఎస్సైగా, వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్ ఎన్, రాజగౌడ్, హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన పోలీసులు గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ లిరావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు.

# అకాల వర్షానికి బొప్పాయి అరటి చాలావరకు నష్టం

**ఉదయం న్యూస్ చాగలమర్రి**



చాగలమర్రి మండలం చిన్న వంగలి పెద్ద వంగలి గ్రామంలో మొన్న కురిసినటువంటి అకాల వర్షానికి బొప్పాయి అరటి చాలావరకు నష్టపోవడం జరిగింది....చాగలమర్రి మండలంలో అరటి తోట 232 ఎకరాల్లో నాటడం జరిగింది బొప్పాయి 139 ఎకరాల్లో నాటడం జరిగింది పంట నష్టమైన రైతులకు త్వరలోనే నష్టపరి హారం వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు..సంబంధిత అధికారులతో రెండు రోజుల్లో మీటింగ్ పెట్టుకుని ఆళ్లగడ్డ తాలూకాలో నష్టపోయిన ప్రతి ఒక రైతుకు అమౌంట్ వచ్చేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు... ఎక్కడైతే మన ఆళ్లగడ్డ తాలూకాలో బొప్పాయి సాగు చేస్తున్నారో అక్కడ ట్యూటీ ఫ్రూటీ మిషనరీ పెట్టడానికి ఎవరైనా రైతులు ముందుకు వస్తారో వారికీ ప్రభుత్వం నుంచి మేము సహాయం చేస్తామని అలాగే సబ్సిడీ ఇప్పిస్తామని గతంలో ఇచ్చిన లాగా రైతులకు ట్రాక్టర్లు ఇప్పిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు..కలెక్టర్ గారు ఔట్ అఫ్ లో ఉన్నారు రెండు రోజుల్లో అందుబాటులోకి వస్తారు కచ్చితంగా కలెక్టర్ గారితో మాట్లాడి నష్టపోయిన రైతులందరికీ న్యాయం చేసేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు.

# 10 ఫలితాలలో జిల్లాస్థాయిలో రాణించిన ఎల్లా వత్తుల ZPHS పాఠశాల విద్యార్థి.

**ఉదయం న్యూస్ రుద్ర వరం**



నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం ఎల్లావత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బుధవారం నాడు విడుదలైన 10 ఫలితాలలో జిల్లా స్థాయిలో ఉన్న జడ్పీ పాఠశాల లో కెల్లా అత్యుత్తమ ప్రతిభ కనపర్చి 592/600 మార్కులు సాధించి జిల్లాలో టాపర్గా నిలిచాడని, నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దనరెడ్డి తన కార్యాలయంలో ఎలా వత్తుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకృష్ణను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ: జమ్మూ కాశ్మీర్ పహల్గం, బైసన్ సమీపంలో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నామని, కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి .రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో విహారయాత్రలకు వెళ్లిన పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్చి చంపడం దారుణం అన్నారు. చనిపోయిన కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, దెబ్బలు తగిలిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. నిత్యం యాత్రికులతో రద్దీగా ఉన్న కాశ్మీర్ ప్రాంతంలో మారువేష%శీ%లో తీవ్రవాదులొచ్చి అమాయకులైన యాత్రికులపై దాడి చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ఇటువంటి చర్యలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఉదయం

# చెంచు గిరిజనులతాగునీటి, విద్యుత్ కరెంటు సమస్యలను పరిష్కరించాలని సబ్ కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చిన కొమరం కొమరం భీమ్  రిజన సంఘం గౌరవ అధ్యక్షులు  ఆశీర్వాదం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం ప్రాజెక్ట్**



మార్కాపురం సబ్ కలెక్టర్ ఆఫీస్ నందు సబ్ కలెక్టర్ సుహాస్ వెంకట. త్రినాథ్ నాగ కి కొమరం భీం ఆదివాసి చెంచు గిరిజనసంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వై ఆశిర్వాదం ఆయన కలిసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ ప్రకాశం జిల్లా దోర్నాల మండలం నందిగూడెం సమీపంలో ఎర్రకురవలో దాదాపు 30 కుటుంబాల చెంచులు నివాసముంటున్నారు. ఇప్పటికి వారు పూరి గుడిసెల్లో నివాసముంటున్నారు. తాగటానికి మంచినీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది దాతలు మంచినీటి బోరు వేసినప్పటికీ ఆ బోర్ చెడిపోయి ఐదు నెలలు కావస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోవట్లేదు. చెంచు గిరిజనులు తాగటానికి నీళ్ళు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ఊరు మంచినీళ్ల బోరు రిపేరు చేయించి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పింఛన్లు లేనివారికి వచ్చేలా చూడాలిపూరి గుడిసెల బదులు పక్కా ఇల్లు నిర్మించివిద్యుత్తు కరెంటు స్తంభాలు ఏర్పాటుచేసి,వారుంటున్న ఇళ్లకు కరెంటు నిర్మాణం చేపట్టాలి. ఈ సమస్యలను పరిష్కరించాలని శ్రీశైలం ఐ టి డి ఏ పి ఓ దృష్టికి కి తీసుకెళ్లినప్పటికీ మంచినీటి బోరు రిపేరు చేయించటానికి మా దగ్గర బడ్జెట్ లేదని చెప్తున్నారు కావున తమరు పెద్దమనషు చేసుకొని గ్రామ పంచాయతీ నిధుల ద్వారా మంచినీటి బోరు రిపేరు చేయించి ఆ చెంచుగూడెంలో నివాసం ఉంటున్న అందరికీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు అయ్యేలాగా పొందుపరిచిన అంశాలని పెద్ద మనసుతో పరిష్కరింప బడేలా చూడాలని విషయాలను జిల్లా కలెక్టర్ మరియు మండల గ్రామ రెవెన్యూ గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరుపేదలైన చెంచు గిరిజన సమస్యలు పరిష్కరింపబడేలా చూడాలని మీ ద్వారా జిల్లా కలెక్టర్ గారిని, శ్రీశైలం ఐటీడీఏ పిఓ

జిల్లా ఉన్నతాధికారులను కోరడమైనది. స్పందించిన సబ్ కలెక్టర్ చెంచు గిరిజన గుడానికి మంచినీరు సదుపాయాన్ని ఏర్పాటు చేయిస్తామని వారి సమస్యలను పరిష్కరింపబడేలా చూస్తారని విషయం జిల్లా కలెక్టర్ అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆయన చెప్పడం జరిగింది ఆయన కలిసిన వారిలో కొమరం భీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం దాసరి గురవయ్య,నాగుల గాలయ్య,చెంచు గిరిజనులు పాల్గొన్నారు

# ఉగ్రవాదుల దాడి అమానుషం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ: జమ్మూ కాశ్మీర్ పహల్గం, బైసన్ సమీపంలో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని సిపిఎం పార్టీగా ఖండిస్తున్నామని, కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలనీ సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టి .రామచంద్రుడు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ కాశ్మీర్లో విహారయాత్రలకు వెళ్లిన పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్చి చంపడం దారుణం అన్నారు. చనిపోయిన కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని, దెబ్బలు తగిలిన వారికి మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు. నిత్యం యాత్రికులతో రద్దీగా ఉన్న కాశ్మీర్ ప్రాంతంలో మారువేష%శీ%లో తీవ్రవాదులొచ్చి అమాయకులైన యాత్రికులపై దాడి చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. ఇటువంటి చర్యలు జరగకుండా కేంద్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విమానం బాడీపై బుల్లెట్ల ఆనవాళ్లు.. కజిక్ ప్రమాదం వెనుక కుట్ర

ప్రయాణికులతో వెళ్తున్న విమానం గాల్లో ఉండగా నియంత్రణ కోల్పోవడంతో నేరుగా భూమిపైకి దూసుకువచ్చింది. ఈ క్రమంలోనే భూమిని తాకగానే పేలిపోవడంతో భారీ ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ఈ విమానంలో సిబ్బంది, ప్రయాణికులు సహా మొత్తం 67 మంది ఉన్నారు. ఈ ఘోర ప్రమాదంలో 42 మంది ప్రాణాలు కోల్పోగా.. 25 మంది ప్రాణాలతో బయటపడ్డారు. వారిలో కొందరికి స్వల్ప గాయాలు అయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. 11 ఏళ్ల బాలిక, 16 ఏళ్ల బాలుడు సహా ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అయితే, ఈ ఘటన వెనుక కుట్ర కోణం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

కజకిస్థాన్‌లో అజర్‌బైజాన్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన ప్రయాణికుల విమానం కుప్పకూలిన ఘటన అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 40 మందికి పైగా మృతి చెందగా పలువురు గాయపడ్డారు. ప్రమాద సమయంలో విమానంలో 67 మంది ప్రయాణికులు, ఐదుగురు సిబ్బందితో కలిపి మొత్తం 72 మంది ఉన్నారు. వీరిలో 28 మంది



ప్రాణాలతో బయటపడినట్లు న్యూస్ ఏజెన్సీ రాయిటర్స్ వెల్లడించింది.

అజర్ బైజన్‌లోని బాకు నగరం నుంచి రష్యాలోని గ్రోజ్నికి వెళ్తోన్న విమానం బుధవారం కజికిస్థాన్‌లోని అక్టావ్‌లో కూలిపోయింది. పక్షి ఢీకొనడంతో పైలట్ ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తుండగా ప్రమాదం జరిగిందని రష్యా ఏవియేషన్ చెబుతుండగా.. ప్రమాద దృశ్యాలను చూసిన నెటిజన్లు మాత్రం పలు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు. ఆ సమయంలో రష్యా - ఉక్రెయిన్ మధ్య దాడులు జరగడమే అందుకు కారణం. దానిని కీవ్‌కు చెందిన డ్రోన్‌గా భావించడం వల్లే ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ కూల్చివేసినట్లు అనుమానిస్తున్నారు. ఉక్రెయిన్ డ్రోన్ దాడులను రష్యా తిప్పికొడుతున్న సమయంలోనే పైలట్ అప్రమత్తమై ఓ కాల్ పంపించారని కొన్ని మీడియా సంస్థల కథనాలు పేర్కొన్నాయి. అలాగే కొన్ని చిత్రాల్లో విమానం బాడీపై బుల్లెట్ ఆనవాళ్లు కనిపించినట్లు వెల్లడించాయి. అయితే, ఈ కథనాలపై కజఖ్‌స్థాన్ డిప్యూటీ ప్రధానిని మీడియా ప్రశ్నించగా కచ్చితమైన సమాధానం రాలేదు.

పక్షి ఢీకొట్టిన తర్వాత అత్యవసర పరిస్థితి తలెత్తడంతో.. విమానాన్ని అక్టావ్‌కు దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండింగ్ చేయాలని పైలట్లు భావించారని రష్యా పౌర విమానయాన ప్రాధికార సంస్థ 'రొసావియాత్సియా' తెలిపింది. అత్యవసర ల్యాండింగ్ క్రమంలో విమానం నియంత్రణ కోల్పోయిందని,. అక్టావ్‌కు 3 కిలోమీటర్ల దూరంలో ఏటవాలుగా కిందకు దిగి నేలను బలంగా ఢీకొట్టిందని వెల్లడించింది. దీంతో విమానం ముక్కలై.. మంటలు చెలరేగాయని పేర్కొంది. ఈ ప్రమాదం తాలూకు వీడియోలు సోషల్‌మీడియా వైరల్‌గా మారాయి.

మరోవైపు, ప్రపంచమంతా క్రిస్మస్ పండగని జరుపుకుంటుంటే రష్యా, ఉక్రెయిన్ మాత్రం ఢీ అంటే ఢీ అంటూ దాడులకు పాల్పడ్డాయి. ఉక్రెయిన్‌లోని ప్రధాన విద్యుత్తు కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని 70కిపైగా క్షిపణులు, 100కుపైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్వయంగా ఈ వివరాలను వెల్లడించారు. రష్యా ప్రయోగించిన వాటిలో బాలిస్టిక్ మిసైల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. తాము కనీసం 50 క్షిపణులు, పలు డ్రోన్లను కూల్చివేసినట్లు వెల్లడించారు. అటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉద్దేశపూర్వకంగానే క్రిస్మస్ రోజున తమపై దాడులు జరిపించారని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలిడిమీర్ జెలెన్‌స్కీ ఆరోపించారు.

# వడదెబ్బ నుంచి తప్పించుకోవాలంటే ఇలా చేయండి

**ఉదయం న్యూస్**



ఎండలోకి వెళ్లినప్పుడు తల తిరగడం, వామిట్స్, ఇతర సమస్యలు ఎదురైతే అది వడదెబ్బే. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య కాలంలో ఎండలో శారీరక శ్రమ ఉన్న పని చేయకపోవడం ఉత్తమం. టోపీ, స్కార్ఫ్, రుమాలు వంటి వాటిని తలకు కట్టుకోవడం మేలు. వైట్ కాటన్ దుస్తులు ధరించాలి. ఎండ ఎక్కువగా ఉన్నప్పుడు బాలింతలు, చిన్నపిల్లలు, వయో వృద్ధులు బయటకు వెళ్లకూడదు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభించాలని

**జిల్లా కలెక్టర్  ఎం. మనుచౌదరి సంబంధిత అధికారులను ఆదేశించారు**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు మరియు బ్యాంకర్లతో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చిందని అన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల ద్వారా దాదాపు 60 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు వారిలో నుండి జిల్లాకు ఇచ్చిన టార్గెట్ ప్రకారం శాఖల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని అన్నారు. రేపు శుక్రవారం మండల స్థాయిలో ఎంపీడీవోలు, బ్యాంకారులు సమావేశం నిర్వహించి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖలు మరియు బ్యాంకులవారీగా దరఖాస్తుల స్క్రుటిని నిర్వహించాలని అన్నారు. ఎస్బిఐ, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మరియు యూనియన్ బ్యాంకులలో ఎక్కువ దరఖాస్తులు వచ్చాయని లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని అన్నారు. సంబంధిత శాఖల వారీగా మరియు బ్యాంకర్ల వారీగా సిద్ధం చేసిన లబ్ధిదారుల జాబితాను మే 21వ తేదీలోగా కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం హరిబాబు, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ, సెట్విన్, పరిశ్రమలు శాఖల అధికారులు, బ్యాంకర్లు, నాబార్డ్ ఏజీఎం తదితరులు పాల్గొన్నారు.

# సిరియాలో హింసాత్మక ఘర్షణలు..



**అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.**

సిరియా మాజీ అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు మరణశిక్ష విధించిన ఓ అధికారిని ప్రస్తుత ప్రభుత్వం అరెస్ట్ చేసేందుకు ప్రయత్నించింది. ఈక్రమంలోనే పెద్ద ఎత్తున ఘర్షణలు చోటు చేసుకున్నాయి. ఓవైపు బలగాలు కాల్పులు జరుపుతుంటే మరోవైపు సాయుధులు ఎదురు కాల్పులు జరపారు. ఈ ఘటనలో మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోగా.. మరో పది మంది తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవలే తిరుగుబాటుదారులు సిరియాను వారి అధీనంలోకి తీసుకోగా.. అధ్యక్షుడు బషల్ అల్ అసద్ అక్కడి నుంచి రష్యాకు పారిపోయారు. ఇక అప్పటి నుంచి కొత్త ప్రభుత్వమే సిరియాను పాలిస్తోంది. అన్ని గొడవలు తగ్గి దేశం శాంతియుతంగా నడుస్తుందనుకుంటే.. పలు చోట్ల హింసాత్మక ఘటనలు ఇంకా చెలరేగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా మాజీ అధ్యక్షుడు అసద్ పాలనలో వేలాది మంది ఖైదీలకు అన్యాయంగా మరణశిక్ష విధించిన ఓ అధికారిని అరెస్ట్ చేసేందుకు కొత్త ప్రభుత్వంలోని బలగాలు వెళ్లాయి. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 17 మంది చనిపోగా.. 10 మందికి తీవ్ర గాయాలు అయ్యాయి.

అసద్ దేశం విడిచి పారిపోయిన తర్వాత నుంచి దేశాధ్యక్ష పదవిని అబు మహ్మద్ అల్ జోలానీ చేజిక్కించుకున్నారు. ఈ ఘటనలో సిరియా ప్రజలు అంతా పండుగ చేసుకున్నారు. 50 ఏళ్లుగా కుటుంబ నియంత పాలను చూశామని.. ఇప్పుడు స్వేచ్ఛగా బతకొచ్చు అనుకుంటూ కలలు కన్నారు. ఆ దిశగానే అల్ జోలానీ ప్రభుత్వం కూడా అడుగులు వేసింది. కానీ తాజాగా జరిగిన ఓ ఘటనలో మరోసారి హింస చెలరేగింది. ముఖ్యంగా అసద్ పాలన సమయంలో సైనిక న్యాయ విభాగం డైరెక్టర్, ఫీల్డ్‌కోర్ట్ చీఫ్‌గా మహమ్మద్ కంజో హాసన్ బాధ్యతలు నిర్వహించారు.

అయితే మహమ్మద్ కంజో హాసన్ అన్యాయంగా అనేక మంది ఖైదీలకు మరణశిక్షలు విధించారని ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. అవసరం లేకపోయినా మరణ శిక్షలు విధిస్తూ.. అమాయక ప్రజల ప్రాణాలు తీసిన ఆ అధికారిని అరెస్ట్ చేయాలని అల్ జోలానీ ప్రభుత్వం బలగాలకు సూచించింది. దీంతో వాళ్లు సదరు అధికారిని అరెస్ట్ చేసేందుకు టార్టస్ ప్రావిన్సులో ఉన్న అతడి ఇంటికి వెళ్లారు. ఈక్రమంలోనే రెండు వర్గాల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఒకరిపై ఒకరు కాల్పులు జరుపుకున్నారు.

దీంతో కొత్త ప్రభుత్వంలోని మొత్తం 14 మంది జనరల్ సెక్యూరిటీ అధికారులు ప్రాణాలు కోల్పోయారు. అలాగే ముగ్గురు సాయుధులు కూడా మృతి చెందారు. అంతేకాకుండా మరో 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయాన్ని సిరియన్ అబ్జర్వేటరీ ఫర్ హ్యూమాన్ రైట్స్ సంస్థ సోషల్ మీడియా వేదికగా వెల్లడించింది. ఇదిలా ఉండగా.. అసద్ పాలన సమయంలో చివరి 13 ఏళ్లలోనే మొత్తం 5 లక్షలకు పైగా ఖైదీలకు మరణ శిక్షలు విధించారు.

# ఉగ్రవాదుల దాడి అమానుషం

**దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి**

**బేతంచర్ల, ఉదయం న్యూస్:**



జమ్మూ కాశ్మీర్ పహల్గం, బైసన్ సమీపంలో పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడాన్ని నిరసిస్తూ హిందూ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో బేతంచర్ల పట్టణంలోని ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి కొత్త బస్టాండ్ వరకు రాలి నిర్వహించారు. ఈ సందర్భంగా గుండా గోపాల్, మోహన్ లు ఉగ్రవాది దాడిని ఖండించి వారిని శిక్ష పడాలని నినాదాలుతో రాలి నిర్వహించారు. దాడి లో మరణించిన కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారి సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిపల్లె నారాయణ, సుబ్బారావు తదితరులు ఉన్నారు

# భారత్ నెత్తిన చైనా మరో బాంబ్..



ప్రపంచలోనే అత్యంత పెద్ద హైడ్రో ప్రాజెక్ట్ చైనాలో ఉంది. యాంగ్జి కియాంగ్ నదిపై నిర్మించిన త్రీ గోర్జెస్ డ్యామ్ వల్ల భూమికి భారీ ముప్పు ఉందని, ఇది భూమిని ప్రభావితం చేస్తోందని ఇటీవల ఓ అధ్యయనం వెల్లడించింది. దీని వల్ల భూభ్రమణ వేగం తగ్గిపోయిందని తెలిపింది. ఇక, ఈ ప్రాజెక్ట్ కారణంగా జీవారణం కూడా దెబ్బతింది. ఈ క్రమంలో చైనా దీనికి మూడు రెట్ల సామర్థ్యంతో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతోంది.

సరిహద్దుల్లో పాకిస్థాన్ కంటే చైనా రూపంలోనే పెను ప్రమాదం పొంచి ఉంది. ఓవైపు వివాదాలను పరిష్కరించుకుందామని చెబుతూనే.. ఇంకోవైపు కొత్త సమస్యలను సృష్టిస్తోంది. తాజాగా, జలవిద్యుత్ కోసం ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్ నిర్మాణానికి డ్రాగన్ ఆమోదం తెలిపింది. సరిహద్దుల్లోని టిబెట్‌లో యార్లంగ్ జంగ్పో నది (బహ్మపుత్ర) దిగువ భాగంలో ఈ ప్రాజెక్ట్ నిర్మించనున్నట్లు అక్కడి మీడియా కథనాలు ప్రచురించాయి. ఈ ప్రాజెక్టు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 300 బిలియన్ కిలోవాట్ అవర్స్ అని 2020లో చైనాకు చెందిన పవర్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ అంచనావేసింది. ప్రస్తుతం అతి పెద్ద డ్యామ్ త్రీగోర్జెస్ సామర్థ్యం కంటే (88.2 బిలియన్ కిలోవాట్ అవర్స్) మూడు రెట్లు అధికం.

చైనా ఉమ్మడి లక్ష్యాలు, ఉద్దీపన పరిశ్రమలైన ఇంజినీరింగ్, టిబెట్‌లో ఉద్యోగ కల్పనలో ఈ ప్రాజెక్ట్ కీలక పాత్ర పోషించనుందని చైనా అధికారిక వార్త ఏజెన్సీ జున్హు నివేదించింది. యార్లంగ్ జంగ్పో నది కేవలం 50 కిలోమీటర్ల తక్కువ పరిధిలోనే 2000 మీటర్ల ఎత్తు నుంచి మైదానంలోకి ప్రవేశిస్తుంది. ఇది భారీ ఎత్తున జలవిద్యుత్ సామర్థ్యాన్ని అలాగే ప్రత్యేకమైన ఇంజనీరింగ్ సవాళ్లను అందిస్తుంది. ఇంజినీరింగ్ ఖర్చులతో సహా నిర్మాణ వ్యయం త్రీ గోర్జెస్ డ్యామ్ (254.2 బిలియన్ యువాన్లు (%వి%34.83 బిలియన్లు)కు కంటే నాలుగు రెట్లు అధికంగా ఖర్చవుతుందని అంచనా వేస్తున్నారు.అయితే, ఈ ప్రాజెక్ట్ వల్ల టిబెట్ పీఠభూమిలోని పర్యావరణంతో పాటు ఎంతమంది ప్రజలు ప్రభావితవుతారనేది మాత్రం అధికారికంగా వెల్లడించలేదు. కానీ చైనా అధికారుల ప్రకారం.. చైనా జలవిద్యుత్ సామర్థ్యంలో మూడింట ఒక వంతు మాత్రమే ఉండే టిబెట్‌లోనిప్రాజెక్టులు...పర్యావరణంపై లేదా దిగువకు నదీ ప్రవాహాలపై పెద్ద ప్రభావం ఉండదు. అయినప్పటికీ, భారత్, బంగ్లాదేశ్‌లు మాత్రం ఈ డ్యామ్ గురించి ఆందోళన లేవనెత్తుతాయి. ఈ ప్రాజెక్ట్ స్థానిక జీవావరణాన్ని మాత్రమే కాకుండా బ్రహ్మపుత్ర నది ప్రవాహం, గమనాన్ని కూడా మార్చే అవకాశం ఉంది. ఇప్పటికే దీనికి ఎగువ ప్రాంతంలో చైనా జలవిద్యుత్ ప్రాజెక్టులు నిర్మించింది. టిబెట్‌లో జన్మించిన బ్రహ్మపుత్ర నది.. భారత్‌లోకి అసోం ద్వారా ప్రవేశించి.. తర్వాత బంగ్లాదేశ్ మీదుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు అత్యంత కీలకమైన ఈ నదీ జలాల ప్రవాహం, పంపిణీ వంటి అంశాలపై సమాచార మార్పిడి కోసం భారత్-చైనాల మధ్య ఒప్పందం ఉంది.

# క్రాంతి వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కార్యక్రమం

**ఉదయం న్యూస్: దేవనకొండ ఏప్రిల్ 24**



దేవనకొండ మండలం లోని ఉపాధి హామీ పని ఆఫీసు ( ఎన్ఆర్ఈజీఎస్ ) లో పనిచేస్తున్నటువంటి కంప్యూటర్ ఆపరేటర్ మహేశ్వరరెడ్డి సహకారంతో క్రాంతి వికలాంగుల మండల సమైక్య ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో సూర్యనారాయణ హాజరు కావడం జరిగింది. ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఈ ఎండాకాల సమయంలో ఎండలు చాలా ఎక్కువగా ఉన్నాయి ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. అలాగే ఈ ఎండకాల సమయంలో ప్రజలు బయటికి వెళ్లకుండా తప్పని పరిస్థితిలో వెళ్ళవలసి వస్తే అప్పుడు ప్రజలు బయటికి వెళ్లాలని తెలియజేశారు. ప్రజలు బయటకు వెళ్ళేటప్పుడు నెత్తి పైన టవ్వాలా మరియు వాటర్ బాటిలను వెంట తీసుకొని వెళ్లాలని తెలియజేశారు కొంతమంది ప్రజలకు మజ్జిగను అందించడం జరిగింది.అలాగే ఈ ఉచిత మజ్జిగ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీ నాయకులు పాల్గొని ప్రజలకు ఈ ఎండాకాల సమయంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి. ఏ విధంగా ఉండాలి అని తెలియజేశారు. మరియు ఈ ఉచిత మజ్జిగ కార్యక్రమంలో పాల్గొని ఉచిత మజ్జిగను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆకుల వీరేష్, బిజెపి మండల కన్వీనర్ బొలేదల కిరణ్ కుమార్, బిజెపి జిల్లా సీనియర్ నాయకులు వీరయ్య స్వామి, బిజెపి సీనియర్ నాయకుడు బోడ రవికుమార్,డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతి కుమార్, జనసేన నాయకులు రామాంజనేయులు, వెలమకూరు వైసీపీ సర్పంచ్ భాస్కర్ తదితర నాయకులు, పాల్గొన్నారు మరియు విశ్వనాథు, క్రాంతి వికలాంగుల మండల సమైక్య సభ్యులు మండల అధ్యక్షుడు ధోని బజారి, వికలాంగుల మండల సెక్రెటరీ ఎం ఆనంద్ , మరియు ఈసీ మెంబర్ సభ్యులు శ్రీనివాసులు, నాగరాజు, స్వాములు,అలిపిర, రసీదు,ప్రజలు పాల్గొనడం జరిగింది

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ఉగ్రదాడి అనాగరిక చర్య



**ఉదయం న్యూస్:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్గంలో అమాయక పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని, అనేకమంది విలువైన ప్రాణాలను బలిగొన్న అనాగరిక ఉగ్రదాడిపై నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలం బ్రాహ్మణ కొట్కూర్ తెలుగుదేశం నాయకుడు మిలిటరీసురేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు ఇటువంటి చర్యలకు పాల్పడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉగ్ర దాడి ఖండిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు. మృతుల కుటుంబీకులలో మనోధైర్యం వీడరాదన్నారు. మానవత్వం ఉన్న ఎవరు ఇలాంటి దాడులు చేయరన్నారు. కూటమి ప్రభుత్వం ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పేకలిస్తుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ న్యాయకత్వంలో భారతదేశం ఐక్యంగా ఉండి దేశ ద్రోహులను కఠినంగా శిక్షిస్తుంది అన్నారు. ఇలాంటి దాడులు చేసిన ఉగ్రవాదులకు ఎన్డీఏ ప్రభుత్వం గుణపాఠం చెబుతుందని మిలటరీ సురేష్ అన్నారు.

# అక్రమ భూములపై ఆరోపణలు నిరాధారమైనవే"

బద్వేలు మాజీ ఎమ్మెల్యే వైకాపా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆయన తమ్ముడు, కాశినాయన మండల జడ్పిటిసి సభ్యుడు సత్యనారాయణ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమపై వస్తున్న భూమి ఆక్రమణ ఆరోపణలను వారు ఖండించారు.

**"చర్యలకు సిద్ధంగా ఉన్నాం"**

"నా తమ్ముడు నాయనపల్లె పంచాయతీలో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేశారని ఎవరికైనా నమ్మకమైతే, నిరూపిస్తే ఆ భూమిని వారికి వదిలేస్తాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు. అధికారులు విచారణ చేయాలన్న డిమాండ్ చేస్తూ, "జిల్లా కలెక్టర్ బద్వేలు, ఆర్డీవో ఎంక్వయిరీ జరిపి అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు" అని తెలిపారు.



**"రాజకీయ ప్రస్థానం, నిస్వార్థ సేవే మా బలం"**

తన రాజకీయ జీవితాన్ని గుర్తుచేసుకున్న గోవిందరెడ్డి గారు, "మేము 20 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఉన్నాం. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, నా ఆధ్వర్యంలో 20 వేల ఎకరాల భూమి పంపిణీ జరిగింది. అందులో ఒక్క ఎకరా కూడా నా బంధువులకు గానీ, తమ్ముడికి గానీ ఇవ్వలేదు" అని తెలిపారు.

**"మీడియా కథనాలు అసత్యం"**

కొంతమంది మీడియా ప్రతినిధులు తప్పుడు కథనాలు ప్రచురించడం బాధాకరమని గోవిందరెడ్డి గారు అభిప్రాయపడ్డారు. "ఆంధ్రప్రభ విలేకరి మా తమ్ముడిని కలిసి '15 ఎకరాలు భూమి కావాలి' అని అడిగారు. మా తమ్ముడు ఆ అభ్యర్థనను తిరస్కరించడంతో, కక్షపూరితంగా కథనాలు రాస్తున్నారు," అని ఆరోపించారు. మా తమ్ముడు 300 ఎకరాలు ఆక్రమించాడని కొన్ని కథనాల్లో వచ్చిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి. ఎంక్వయిరీకి మేము సిద్ధంగా ఉన్నాం. నిజాయితీగానే ముందుకు సాగుతాం," అని గోవిందరెడ్డి స్పష్టం చేశారు

**"నాకు ఒక ఎకరా డీకే టి భూమి కూడా లేదు"**

"నాకు ఆక్రమించాలనే మతి ఉంటే, మా అన్నయ్య ఎమ్మెల్యేగా ఉన్న టైమ్‌లోనే చేసేవాడిని. కానీ నేడు నాకు ఒక డికెట్టు భూమి కూడా లేదు," అని సత్యనారాయణ రెడ్డి తేల్చిచెప్పారు.

# నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూ భారతి పై రైతు అవగాహన సదస్సు కార్యక్రమం:

ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, పిఏసీ చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, ఇతర అధికారులు, రైతులు భూ భారతి చట్టం పై రైతులకు పలు అంశాల పై అవగాహన కల్పించిన అధికారులు. భూముల సమస్యల పరిష్కారానికి రైతుల సందేహాలు నివృతి చేసిన అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూమీ భూములకు సంబంధించి ఈ ప్రభుత్వంలో రక్షణగా ఎలాంటి వివాదాలకు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో భూ భారతి పై అవగాహన సదస్సు నిర్వహిస్తుందిభూమి అంటే అదొక గౌరవం గతంలో భూముల వివరాలు గ్రామాల వారిగా ఉండేవి హద్దులతో సహా చెప్పే పెద్దనుషులు ఉండేవారు.. అప్పట్లో మాటకు అంత విలువ ఉండేది.

సాదా కాగితాల మీద రాసుకొని అదే పత్రంగా ఉండేది తరువాత రిజిస్ట్రేషన్ ల ద్వారా జరిగింది

భూముల విలువ పెరిగిన తర్వాత ఒక్కో భూమి ఇద్దరు రిజిస్ట్రేషన్ చేసుకోవడం అన్నదమ్ముల పంచాయితీ భూముల మధ్య వివాదం గా మారింది. ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగింది

భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చాం. భూమి అమ్ముకోవాలన్న కొనాలన్నా పూర్తిగా వివరాలు ఉంటాయివారసత్వ భూముల్లో కూడా పంచాయతి ఉంది న్యాయబద్ధంగా విచారణ జరిగిన తర్వాత భూమి సమస్యలు పరిష్కారం అవుతాయి.

కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదు. ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుంది. ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయి. భూ భారతి ద్వారానే ప్రతి భూమికి సమస్య పరిష్కారం అవుతుందిప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురండి. ఎవరు కబ్జా రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతాం

వాటిని అభివృద్ధి కొరకు వాడతాం. ఎక్కడైనా పేదలకు భూములు దానం చేసి ఉండి. దానం చేసిన వారు మళ్ళీ గుంజుకున్న అన్నిటికీ రికార్డులు ఉంటాయి. భవిష్యత్ లో భూ పంచాయితీ లు ఉండవుప్రభుత్వం అనేక రకాలుగా ఆలోచన చేసి భూ భారతి తీసుకొచ్చిందిమీకు ఏ సమస్య ఉన్న అప్లికేషన్ పెట్టుకోండి. జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో అమలు అవుతుందిమీ సమస్య ఏమున్నా అధికారుల దృష్టికి తీసుకురండి. సమస్య పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చొరవ తీసుకుంటారు భవిషత్ లో సమస్యలు ఉండవు.

# ఇది పర్యాటకులపై దాడి కాదు భారత్ పై దాడి:

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**

ఉగ్రవాది ఎక్కడ తల దాచుకున్న సరే వెతికి మరి శిక్షిస్తామని ప్రధానమంత్రి అన్నారు. ఉగ్రవాదులకు మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠినంగా శిక్షిస్తామని అన్నారు.

జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బీహార్ లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో ప్రధాని పాల్గొన్నారు. పహల్గామ్ ఉగ్రదాడిపై నేరుగా స్పందించారు. అమాయకులైన ప్రజలను పొట్టన పేట్టుకున్న వారిని వదిలే ప్రసక్తే లేదన్నారు.

ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి.

ఈ ఉగ్రదాడి వెనుక ఉన్న వారు.. ఇందులో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది భారతీయులు విరిచేస్తారు. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు యావత్ భారత్ దృఢ సంకల్పంతో ఉంది



అమాయకులైన ప్రజలను ఉగ్రవాదులు అతికిరాతకంగా చంపేశారు. ఈ దుర్మార్గమైన దాడులకు తెగబడ్డవారు ఎక్కడున్నా తీసుకొచ్చి మట్టిలో కలిపేసే సమయం వచ్చింది. ముష్కరులు కలలో కూడా ఊహించని విధంగా వారిని శిక్షిస్తాం. ఇది పర్యటకులపై జరిగిన దాడి కాదు.. భారత్‌పై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. దాడులకు పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించు కుంటారు.

అని ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన విదేశాల కు ప్రధాని మోదీ ధన్యవాదాలు తెలియ జేశారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని ప్రధాని పేర్కొన్నారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# వరంగల్ జిల్లాలో 14 మంది మావోయిస్టులు లొంగుబాటు:

**వరంగల్ ప్రతినిధి, ఉదయం న్యూస్**

వరంగల్ జిల్లా కేంద్రంలో 14 మంది మావోయిస్టులు గురువారం లొంగిపో యారు. పోలీసులు ఎదుట లొంగిపోయిన వారిని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, మీడియా ముందుకు తీసుకువచ్చారు. ఒక్కొక్క మావోయిస్టు కు రూపాయలు 25 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ.

నక్సలిజం మార్గాన్ని వదిలిపెట్టి కుటుంబంతో కలిసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆయన సూచించారు. మావోయిస్టులు హింసాయుత విధానాలు వదిలి వేసేలా చేయడమే మా ఉద్దేశం ఏ రాష్ట్రానికి చెందిన మావోయిస్టులు వచ్చి లొంగిపోయిన సహకారం అందిస్తాం జనజీవన స్రవంతిలో కలిస్తే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐజి చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు.

లొంగిపోయిన వారి పేర్లు:

ఏవో బిఎస్ జెడ్ సి, డివిజన్ గాలికొండ ఏరియా కమిటీ సభ్యుడు మడవి అంద రాజేష్, మరియు కేంద్ర కమిటీ సభ్యుడు గాజర్ల రవి, ఉదయ్ కి చెందిన ప్రొటెక్షన్ టీం ఏరియా కమిటీ సభ్యురాలు సోడి కోసి, డివిజన్ కమిటీ సభ్యులు మరకం హిడుమే, మడకం జోగి, కోవాసి జోగి, పోడియం భూమిక, సోడి కోసి వెన్నెల, సోడి బుద్రి బద్రి, మడవి పూజే, హేమ్లా సోను, సోడి రమేష్ భీమా మిలిషియా సభ్యులు అట్టం బుద్ర, కోవాసి ఇడుమ, కోర్సా లాలు, హేమ్లా సుక్కు అర్జున్, కోర్సా సుక్కు లొంగిపోయినవారు.

ఛత్తీసగఢ్, ఒరిస్సా రాష్ట్రల లో పలు విధ్వంసకర సంఘటనలలో, పోలీసు లపై దాడి చేసిన ఘటనల లో, ఇన్ఫార్మర్ల నెపంతో హత్య చేసిన సంఘట నలలో పాల్గొన్నారు.



# కౌతాళం లో రెండు రోజులకు ఒకసారి నీళ్లు వదలాలి

అధికారులకు వినతి పత్రం అందించారు

**కౌతాళం ఉదయం న్యూస్:**

కౌతాళంకు 15 రోజులకు ఒకసారి తాగునీరు వదులుతున్నారని ఎస్ ఎస్ ట్యాంకు ప్రత్యేకంగా కరెంటు లైన్ వేయాలని ఎస్ ఎస్ ట్యాంకులో అదనంగా పంపింగ్ మోటర్ ఏర్పాటు చేయాలనికౌతాళంలో అదనంగా మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు ఏర్పాటు చేయలని సిపిఎం మల్లయ్య గ్రామ ప్రజలు అధికారులు దగ్గర విన్నవించుకున్నారు. వారు మాట్లాడుతూ

కౌతాళం మండల కేంద్రంలో రాజనగర్ దగ్గర ఎస్ ఎస్ ట్యాంక్ ఉన్నది. ఆ ట్యాంక్ నుంచి కౌతాళం కు నీళ్లు సప్లై చేస్తున్నారు. ఎప్పుడో 40 ,50 సంవత్సరాల క్రితం కౌతాళంలో పైపు లైను ఏర్పాటు చేసినారు. జనాభా పెరుగుదల ,ఏరియా కాలనీలు పెరగడం వల్ల ఒక ఓవర్ హెడ్ ట్యాంక్ నీళ్లు సరిపోవడం లేదు. అదే టైంలో అదనంగా రెండు ఓవర్ హెడ్డ్ ట్యాంకులు ఏర్పాటు చేసి ఉంటే బాగుండేదని వాపోయారు.

ఎస్ ఎస్ ట్యాంక్ నుంచి కౌతాళం, బాపురం ,ఉరుకుంద, ఎరిగేరి గ్రామాలకు నీళ్లు సప్లై చేస్తున్నారు .అన్ని గ్రామాలకు ప్రత్యేకంగా పంపి మోటర్లు ఉన్నాయి .కానీ కౌతాళంకు, బాపూరంకు రెండు గ్రామాలకు కలిపి ఒకే మోటరు ఉన్నది. కరెంటు ప్రాబ్లం ,మోటర్లు కాలిపోతే నీటి సమస్య చాలా తీవ్రంగా ఏర్పడుతుంది. నాలుగు రోజులు క్రితం మోటర్ కాలిపోవడం వల్ల 15 రోజులైనా వార్డులలో నీళ్లు రావడం లేదు .నీటి సమస్యతో ఇతర పనులు కూడా పోవడం ప్రజలు మానుకున్నారని తెలిపారు. నేటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎంపీడీవో , ఆర్ డబ్ల్యూ ఎస్ ఏయి కు వినతి పత్రం అందించారు.

వారు వెంటనే స్పందించి కౌతాళంలో నీటి సమస్యలు రాకుండా చూడగలమని హామీయిచ్చారు.

# జగద్గురు శ్రీ శ్రీ శ్రీ అవధూత దిగంబర పద్మనాభ స్వామి వారి ఆశ్రమంలో చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ శిబిరం ఏర్పాటు చేయడం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఆళ్లగడ్డ శ్రీ లక్ష్మీ నరసింహ నగర్లో శ్రీ పద్మనాభ స్వామి వారి ఆశ్రమం తరపున చలివేంద్రం మరియు ఉచిత మజ్జిగ శిబిరం కడప రోడ్డునఏర్పాటు చేయడం జరిగింది. ఎండలు ఎక్కువగా ఉండడంతో అటు ఇటు వెళ్తున్న ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మజ్జిగ త్రాగడం జరిగినది. ఆలయ కమిటీ మురళి,సంజీవ రాయుడు, శివారెడ్డి, మనోహర్, వెంకటసుబ్బయ్య, విజయ్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఈత సరదా విషాదంగా మారకూడదు జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**




వనపర్తి ఏప్రిల్ -24: వేసవికాలంలో పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడంతో ఎంతో మంది పిల్లలు యువకులు, సరదాకోసం, ఈత నేర్చుకోవడానికి చెరువులు, కాలువలకు వెళుతుంటారు ఈత సరదా విషాదం కారాదని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు. సెలవులు ఉన్నందున పిల్లలు ఈతకు వెళ్లే అవకాశం ఉన్నందున ఇట్టి క్రమంలో ప్రమాదాలు జరిగి నీటిలో మునిగి ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. ఈత సరదా విషాదంగా మారకూడదని సూచించారు. ఈత రానివారు బావులు, చెరువుల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదని ఈతను నేర్చుకునే వారు వారి తల్లిదండ్రుల సమక్షంలో నేర్చుకోవాలని తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా చిన్నారులను ఈత కొట్టడానికి పంపించడం ద్వారా ఏవైనా అనుకోని సంఘటనలు జరిగితే జరిగే నష్టాన్ని ఎవరూ పూడ్చలేరని ముఖ్యముగా తల్లిదండ్రులు తమ పిల్లలను చెరువుల వద్దకు, కాలువల వద్దకు, కుంటలు వద్దకు, క్వారీ గుంతల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా అనుకోని సంఘటన జరిగినట్లయితే పిల్లల ప్రాణానికి ప్రమాదమని ఇట్టి విషయంలో తల్లిదండ్రులు తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని ఎస్పీ సూచించారు.

ఈ వేసవికాలంలో జిల్లాలో ఈత కారణంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసుశాఖ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణాలలో అవగాహన కల్పించే విధంగా, ఈతకు వెళ్ళినప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, పోలీసుశాఖతో ప్రజలంతా సహకరించాలని ఎస్పీ కోరారు.

# రజతోత్సవ సభకు కదం తొక్కుతున్న కార్మికులు.కె.సి.ఆర్ హాయంలో కార్మిక సంక్షేమం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



కార్మిక సంఘాలకు అండగా నిలిచిన నిరంజన్ రెడ్డి. రజతోత్సవ సన్నాహక సమావేశంలో జిల్లా నాయకులు గట్టు యాదవ్,వాకిటి. శ్రీధర్,పలుస. రమేష్ గౌడ్. ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు గంజి హమాలీల రజతోత్సవ సన్నాహక సమావేశం మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గంజి,న్యూగంజి,చాట కూలీలు,తోపుడు బండ్ల సంఘం,ఆటో యూనియన్ సంఘాల అభివృధి కోసం కృషి చేశారని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకొని కుటుంబపెద్దగా వ్యవహరించారని వారి నాయకత్వములో రజతోత్సవ సభకు తరలివస్తున్నారని అన్నారు. అదేవిధంగా 33,23వార్డుల సన్నాహక సమావేశం మాజీ కౌన్సిలర్ ఉంగ్లం. తిరుమల్,నాయకులు యుగంధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్,పలుస. రమేష్ గౌడ్,గంధం. పరంజ్యోతి పాల్గొని పోస్టర్స్ విడుదల చేసి సభకు సమాయత్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఇచ్చిన వాగ్దానాలు అమలు కాక మళ్ళీ కె.సి.ఆర్ ప్రభుత్వమే రావాలని కోరుకుంటున్నారని సభ విజయవంతం కోసం ప్రజల నుండి అనూహ్య స్పందన వస్తుందని తెలిపారు.

# రామరాజ్యాన్ని తలపించిన శోభన పాలన.

చెరిగిపోని అభివృద్ధి సంక్షేమం శోభమ్మ సొంతం.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



ఆళ్లగడ్డ నియోజకవర్గం లో రామ రాజ్యాన్ని తలపించిన భూమా శోభా నాగిరెడ్డి పాలనలో అభివృద్ధి సంక్షేమం పార్టీలకతీతంగా అందించారని సీనియర్ టిడిపి నేత సూ రామ, టిడిపి స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. దివంగత మహా నాయకురాలు మాజీ శాసనసభ్యురాలు భూమా శోభ నాగిరెడ్డి గారి 11 వ వర్ధంతి సందర్భంగా శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని పెద్దమ్మ మోరీ సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శోభమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆళ్లగడ్డ ప్రజలకు అండదండగా అభివృద్ధి ధ్యేయంగా రామరాజ్యం తలపించేలా ప్రజారంజకంగా పాలన అందించి చెరిగిపోని అభివృద్ధికి నాంది పలికారని అన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం కుల మత పార్టీలకు అతీతంగా తన సొంత కుటుంబంలా భావించి సంక్షేమ పథకాలు అందించారని సూర రామ, ఉల్లి వెంకటసుబ్బయ్య తెలిపారు.

# ఆళ్లగడ్డ పట్టణంలోని మార్కెట్ యార్డ్ లో నూతన జొన్నల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




జొన్నల కొనుగోలు కేంద్రం పెట్టడం ముఖ్యం కాదు రైతులకు త్వరగా అకౌంట్లో డబ్బులు వచ్చే లాగా చూసుకోవాలి. రైతులను ఇబ్బందులు పెట్టకూడదు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు అధికారులకు ఆదేశించారు... రైతులు టెస్టింగ్ కోసం చాలా దూరం వెళ్తున్నారని దానివల్ల చాలా డబ్బులు ఖర్చు అవుతున్నాయని అలాకాకుండా ఆళ్లగడ్డలోనే రైతుల కోసం టెస్టింగ్ చేపించే లాగా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు రైతులకు భరోసా ఇచ్చారు...గత ప్రభుత్వంలో రైతే రాజు అంటూ మాయ మాటలు చెప్పారు గత ప్రభుత్వం అని ఎందుకు అంటున్నాను అంటే అది హిట్లర్ పాలన కనుక రైతులు ఎక్కువగా చనిపోయింది కడప జిల్లాలోని...%జవీ=% మిల్స్ తిరుపతి లోనే ఉంది రైతుల కోసం సీఎం చంద్రబాబు నాయుడు గారితో మాట్లాడి ఆళ్లగడ్డలో %జవీ=% మిల్స్ పెట్టిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు రైతులకు భరోసా ఇచ్చారు...

# పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉపాధ్యాయుల కృషి,

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవిఆర్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల నిరంతర సాధన తో చక్కని ఫలితాలు సాధించినట్లు పాఠశాల యాజమాన్యం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల టాపర్ గా జయ వర్షిత 586/600 మార్కులు సాధించి నిలిచిందని, ద్వితీయ స్థానంలో రూపరాణి 579/600 మార్కులు, ప్రతివస్థానంలో బాల హేమంత్ రెడ్డి 578/600 మార్కులు సాధించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా మంచి ఫలితాలతో ఏవిఆర్ సిద్ధంగా ఉంటుందని మనవి చేశారు.




# ప్రతీకారమా.. పరాభవమా

## ముంబయితో సన్‌రైజర్స్ పోరు నేడు

హైదరాబాద్: వరుసగా నాలుగు పరాజయాల అనంతరం పంజాబ్ కింగ్స్‌పై గెలుపుతో గాడినపడ్డట్లే కనిపించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ కథ.. ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమితో మళ్లీ మొదటికొచ్చింది. సగం పూర్తయిన ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ ప్లేఆఫ్ రేసులో మరింత వెనుకబడింది. ప్లేఆఫ్ బెర్తు దక్కాలంటే ప్రతి మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితికి చేరుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం ఉప్పల్ స్టేడియంలో జరిగే పోరులో ముంబయితో సన్‌రైజర్స్ తలపడనుంది. గత మ్యాచ్‌లో వాంఖడే స్టేడియంలో షాకిచ్చిన ముంబయికి ఇప్పుడు సొంతగడ్డపై సన్‌రైజర్స్ ఎలాంటి బదులిస్తుందన్నది ఆసక్తికరం. గెలిచి ప్రతీకారం తీర్చుకుంటుందా? లేదా పరాభవంతో ప్లేఆఫ్‌కు మరింత దూరమవుతుందా? అన్నది చూడాలి.

ఇప్పటి వరకు ఏడు మ్యాచ్‌లాడిన సన్‌రైజర్స్ రెండింట్లో గెలిచి.. నాల్గింట్లో ఓడింది. కేవలం 4 పాయింట్లతో పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉంది. ఈ సీజన్‌లో తొలి పోరులో నెగ్గిన సన్‌రైజర్స్ మళ్లీ ఆరో మ్యాచ్‌లో గెలుపు రుచి చూసింది. సొంతగడ్డపై పంజాబ్‌తో 246 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి భళా అనిపించుకుంది. అయితే ఆ వెంటనే ముంబయితో మ్యాచ్‌లో 162 పరుగులకే పరిమితమై పరాజయం చవిచూసింది. ఒక సారి భారీ స్కోరుతో అలరిస్తున్న సన్‌రైజర్స్.. మరో మారు పరుగుల వేటలో చతికిలపడుతుండటం ఆ జట్టుకు నష్టం చేస్తోంది. ఫ్లాట్ వికెట్‌పై సత్తాచాటుతున్న బ్యాటర్లు.. బంతి కదలికలు ఎక్కువగా ఉన్న పిచ్‌లపై తడబడుతుండటం ప్రతికూలాంశమే. పిచ్ ఎలా ఉన్నా బ్యాటర్లు సత్తా చాటితేనే సన్‌రైజర్స్ ప్లేఆఫ్ రేసులో నిలుస్తుంది. మరోవైపు పరాజయాలతో మొదలుపెట్టిన ముంబయి గెలుపు బాట పట్టింది. మొదటి అయిదు మ్యాచ్‌ల్లో ఒకే ఒక్క గెలుపుతో అభిమానుల్ని నిరాశపరిచిన ముంబయి.. వరుసగా మూడు విజయాలతో హ్యాట్రిక్ కొట్టింది. ఎనిమింట్లో నాలుగేసి మ్యాచ్‌ల్లో గెలుపోటములు నమోదు చేసింది. ప్రస్తుతం 8 పాయింట్లతో పట్టికలో ఆరో స్థానంలో కొనసాగుతోంది. ఆరంభంలో తడబడిన ముంబయి ఇప్పుడు అన్ని రంగాల్లో కుదురుకుని లయను దొరకబుచ్చుకుంది. ముఖ్యంగా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం ముంబయి ఆత్మవిశ్వాసాన్ని రెట్టింపు చేసింది. సూర్యకుమార్ యాదవ్, తిలక్‌వర్మ, కెప్టెన్ హార్దిక్ పాండ్య సహా జట్టులోని ప్రధాన ఆటగాళ్లంతా ఫామ్‌లో ఉండటం

# నన్ను తప్పించలేదు



దిల్లీ: బెంగాల్ క్రికెట్ సంఘం ఫిర్యాదు కారణంగా కోల్‌కతా, గుజరాత్ టైటాన్స్ మధ్య సోమవారం కోల్‌కతాలో జరిగిన ఐపీఎల్ మ్యాచ్‌కు తనను దూరం పెట్టారన్న ఊహాగానాలను వ్యాఖ్యాత హర్ష భోగ్లే కొట్టిపారేశాడు. "సోమవారం కోల్‌కతాలో జరిగిన మ్యాచ్‌లో నేనెందుకు ఏ అనవసర ఊహాగానాలు చేస్తున్నారు. కానీ నేను వ్యాఖ్యానం చేయాల్సిన మ్యాచ్‌ల జాబితాలో ఇది లేదు. నన్ను అడిగి ఉంటే ఈ సమస్య ఉండేది కాదు. టోర్నమెంట్‌కు ముందే రోస్టర్ సిద్ధమైంది. దాని ప్రకారం నేను కోల్‌కతాలో రెండు మ్యాచ్‌లకు పని చేయాలి. ఒక మ్యాచ్‌కు వ్యాఖ్యానం చేశాను. కుటుంబంలో ఒకరి అనారోగ్యం వల్ల రెండో మ్యాచ్‌కు వెళ్లలేకపోయాను" అని భోగ్లే ఎక్స్‌లో పేర్కొన్నాడు.

కేకేఆర్ కెప్టెన్ రహానె, కోచ్ చంద్రకాంత్ పండిట్ ఈడెన్ గార్డెన్స్‌లో మరింత స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లను తయారు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తమ బౌలింగ్ బలానికి తగిన పిచ్‌లు ఇవ్వట్లేదని అసహనం వ్యక్తం చేశారు. కేకేఆర్ కోరుకున్న పిచ్‌లు ఇవ్వాలని భోగ్లే అభిప్రాయపడ్డాడు. కేకేఆర్ డిమాండ్‌ను క్యురేటర్ సుజన్ ముఖర్జీ పట్టించుకోకపోతే ఆ ఫ్రాంఛైజీ తన స్థావరాన్ని మరో చోటుకు మార్చాలని మరో వ్యాఖ్యాత సైమన్ డౌల్ అన్నాడు. దీంతో కోల్‌కతాలో జరిగే మ్యాచ్‌లకు వీళ్లను తొలగించాలని బీసీసీఐని క్యాబ్ కోరింది. క్యురేటర్‌కు మద్దతుగా నిలిచింది.



# సీఎస్కే బలహీనమైన జట్టు.. గెలవాలనే తపన లేదు: సురేశ్ రైనా



ఐపీఎల్‌లో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో ఘోరంగా విఫలమవుతోంది. ఇప్పటివరకు ఎనిమిది మ్యాచ్‌లు ఆడిన చెన్నై.. ఆరు మ్యాచ్‌ల్లో పరాజయంపాలై రెండింట మాత్రమే గెలిచింది. ప్రస్తుతం సీఎస్కే పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. దీంతో చెన్నై ఆటతీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జట్టు ఎంపిక సరిగా లేదని, అందుకే చెన్నై ఈ పరిస్థితిని ఎదుర్కొంటోందని క్రికెట్ విశ్లేషకుల మాట. సీఎస్కే మాజీ ఆటగాడు సురేశ్ రైనా కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాడు. సాయి సుదర్శన్, సాయి కిషోర్ వంటి ప్రతిభావంతులైన లోకల్ ఆటగాళ్లను మెగా వేలంలో తీసుకోలేదన్నాడు. ప్రస్తుతం ఉన్న చెన్నై జట్టుకు గెలవాలనే తపన లేదని, 2025 సీజన్‌లో ఇదే బలహీనమైన టీమ్ అని విమర్శించాడు.

'ఈ సీజన్‌లో బలహీనమైన జట్టు సీఎస్కేనే. వారిలో గెలవాలనే తపన లేదు. ఎవరినీ అగౌరవపరచడానికి ఇలా మాట్లాడటం లేదు. కానీ, సీఎస్కే అంటేనే ఒక బ్రాండ్. అది ఇప్పుడు లేదు. తమిళనాడు ప్రీమియర్ లీగ్‌లో స్థానిక ఆటగాళ్లు ఎలా ఆడారో చూడండి. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడుతున్న సాయి సుదర్శన్ అదరగొడుతున్నాడు. సాయి కిశోర్, షారుక్ ఖాన్‌లు కూడా గుజరాత్‌కు ఆడుతున్నారు. మీరు (సీఎస్కే) స్థానిక ఆటగాళ్లను తీసుకురావాలి. మేము టైటిళ్లు గెలిచినప్పుడు సీఎస్కేలో తమిళనాడు ప్లేయర్స్ మురళీ విజయ్, లక్ష్మీపతి బాలాజీ, బద్రీనాథ్, అశ్విన్ ఉన్నారు' అని రైనా పేర్కొన్నాడు.

**పతనానికి ప్రధాన కారణం అదే**

పవర్‌ప్లేలో దూకుడుగా ఆడకపోవడమే చెన్నై సూపర్ కింగ్స్ జట్టు పతనానికి ప్రధాన కారణమని రైనా విమర్శించాడు. పవర్ ప్లేలో డాట్ బాల్స్ ఆడకూడదని, స్ట్రైక్‌రోటేషన్ మ్యాచ్‌లను గెలిపిస్తుందన్నాడు. 'మేం చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడినప్పుడు డాట్ బాల్స్ ఆడేవాళ్లం కాదు. స్ట్రైక్‌రోటేషన్ అనేది చాలా ముఖ్యం. మేం మొదటి ఆరు ఓవర్లలో దూకుడుగా ప్రదర్శిస్తే.. డెత్ ఓవర్లలో ధోనీ, ఎల్బీ మోర్కెల్ ఫినిషింగ్ టచ్ ఇచ్చేవారు. ఇలా చేయడం వల్లే చెన్నై విజయవంతమైన జట్టుగా నిలిచింది' అని సురేశ్ రైనా వివరించాడు.



రాహుల్ 57 నాటౌట్



పోరెల్ 51

# దిల్లీ అలవోకగా.. లఖ్‌నవూపై విజయం

## విజృంభించిన ముకేశ్ మెరిసిన రాహుల్, పోరెల్

లఖ్‌నవూ: గత మ్యాచ్‌లో పరాజయం నుంచి తేరుకుంటూ.. దిల్లీ క్యాపిటల్స్ సత్తా చాటింది. మంగళవారం ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో లఖ్‌నవూ సూపర్‌జెయింట్స్‌ను చిత్తు చేసింది. ముకేశ్ (4/33) విజృంభించడంతో మొదట లఖ్‌నవూ 159/6కే పరిమితమైంది. మార్‌క్రమ్ (52బీ 33 బంతుల్లో 2ఐ4, 3ఐ6), మిచెల్ మార్ష్ (45బీ 36 బంతుల్లో 3ఐ4, 1ఐ6), బదోని (36బీ 21 బంతుల్లో 6ఐ4) రాణించారు. స్టార్క్ (1/25), చమీర (1/25), అక్షర్ (0/29) ఎల్‌ఎస్‌జీని కట్టడి చేయడంలో కీలక పాత్ర పోషించారు. రాహుల్ (57 నాటౌట్‌బీ 42 బంతుల్లో 3ఐ4, 3ఐ6), అభిషేక్ పోరెల్ (51బీ 36 బంతుల్లో 5ఐ4, 1ఐ6), అక్షర్ పటేల్ (34 నాటౌట్‌బీ 20 బంతుల్లో 1ఐ4, 4ఐ6) సత్తా చాటడంతో లక్ష్యాన్ని దిల్లీ 17.5 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. 8 మ్యాచ్‌ల్లో దిల్లీకిది ఆరో విజయం కాగా.. 9 మ్యాచ్‌లు ఆడిన లఖ్‌నవూకిది నాలుగో ఓటమి.



ముకేశ్ 4/33

ఛేదన సాఫీగా..: పోరెల్ రాణించడంతో ఛేదనలో దిల్లీకి మంచి ఆరంభమే లభించింది. పవర్‌ప్లే ముగిసేసరికి ఆ జట్టు కరుణ్ నాయర్ (15)ను కోల్పోయి 54/1తో నిలిచింది. రాహుల్‌తో కలిసి పోరెల్ ఇన్నింగ్స్‌ను నడిపించాడు. రాహుల్ ఎక్కువగా సింగిల్స్‌కే పరిమితమయ్యాడు. ఎదుర్కొన్న తొలి 18 బంతుల్లో 16 పరుగులు చేశాడు. 7 నుంచి 9 ఓవర్ల మధ్య దిల్లీకి 12 పరుగులే వచ్చాయి. అయితే స్కోరు వేగం తగ్గినా లక్ష్యం పెద్దది కాకపోవడంతో దిల్లీకి ఆందోళన అవసరం లేకపోయింది. గేర్ మార్చిన రాహుల్.. బిష్ణోయ్, మార్‌క్రమ్ ఓవర్లలో సిక్స్‌లతో స్కోరు బోర్డుకు ఊపుతెచ్చాడు. 12వ ఓవర్లో జట్టు స్కోరు 105 వద్ద పోరెల్ ఔటైనా.. రాహుల్, అక్షర్ చెలరేగిపోవడంతో 13 బంతులు మిగిలుండగానే దిల్లీ లక్ష్యాన్ని అందుకుంది. అక్షర్ (%ూఇఖుతీ ూఫవశ్రీ%) నాలుగు సిక్స్‌లు బాదేశాడు. రాహల్-అక్షర్ జంట అభేద్యమైన మూడో వికెట్‌కు 36 బంతుల్లో 56 పరుగులు జోడించింది.

ఘనంగా మొదలైనా..: లఖ్‌నవూ జట్టు అంతకుముందు అంత తక్కువ స్కోరుకు పరిమితం కావడం ఏమాత్రం ఊహించనిదే. మంచి స్కోరు దిశగా సాగిన ఆ జట్టు అనూహ్యంగా గతి తప్పింది. లఖ్‌నవూ ఇన్నింగ్స్‌లో రెండు అర్ధభాగాలు పూర్తి భిన్నంగా సాగాయి. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన లఖ్‌నవూ.. ఓపెనర్లు మార్‌క్రమ్, మార్ష్ రాణించడంతో 9 ఓవర్లలో 82/0తో నిలిచింది. మార్‌క్రమ్ సూపర్ ఫామ్‌ను కొనసాగించాడు. మార్ష్ మాత్రం తాను ఎదుర్కొన్న తొలి 24 బంతుల్లో 32 పరుగులే చేశాడు. విధ్వంసక వీరుడు పూరన్ రావాల్సివుండడంతో స్కోరు బోర్డు జోరందుకుంటుందని, ఆరంభాన్ని ఉపయోగించుకుని భారీ స్కోరు చేయొచ్చని లఖ్‌నవూ భావించి ఉంటుంది. కానీ అనూహ్యంగా ఆ జట్టు ఇన్నింగ్స్‌కు కుదుపునకు గురైంది. చకచకా వికెట్లు కోల్పోయిన లఖ్‌నవూ.. భారీ స్కోరు సరి కదా ఓ మాదిరి లక్ష్యాన్ని కూడా నిర్దేశించలేకపోయింది. ఆఖరి 11 ఓవర్లలో కేవలం 77 పరుగులే చేసి ఆరు వికెట్లు కోల్పోయింది. దిల్లీ పుంజుకున్న తీరు అద్భుతం. ఆ జట్టు బౌలర్లు విజృంభించడంతో ఎల్‌సీజీ ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. 9.5 ఓవర్లలో 87/0 ఉన్న ఆ జట్టు.. 23 పరుగుల వ్యవధిలో నాలుగు వికెట్లు కోల్పోయి చిక్కుల్లో పడింది. మార్‌క్రమ్‌ను ఔట్ చేయడం ద్వారా లఖ్‌నవూ పతనాన్ని చమీర ఆరంభించగా.. చకచకా రెండు ఫోర్లతో జోరు మీద కనిపించిన ప్రమాదకర బ్యాటర్ పూరన్ (9)ను స్టార్క్ వెనక్కి పంపాడు. ఆ తర్వాత ముకేశ్ ఆ జట్టు పని పట్టాడు. గొప్పగా బౌలింగ్ చేసిన అతడు.. ఒకే ఓవర్లో సమద్ (2), మార్ష్‌ను ఔట్ చేశాడు. 14వ ఓవర్లలో 110/4తో నిలిచిన లఖ్‌నవూను మిల్లర్ (14 నాటౌట్)తో కలిసి ఆదుకునే ప్రయత్నం చేశాడు బదోని. కానీ కుల్‌దీప్, ఇతర బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో పరుగులు వేగంగా రాలేదు. బదోని కాస్త బ్యాట్ బ్యాట్ ఝళిపించినా.. మిల్లర్ పరుగుల కోసం చెమటోడ్చాడు. అయితే ముకేశ్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో బదోని వరుసగా మూడు ఫోర్లు కొట్టడంతో లఖ్‌నవూ 160కి చేరువగా వెళ్లగలిగింది. చివరి రెండు బంతుల్లో బదోని, పంత్ ఔటయ్యారు.



## కొత్త లుక్ కుదిరిందా?

ప్రతి సినిమాకీ ఓ కొత్త లుక్‌తో ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరిచే ప్రయత్నం చేస్తుంటారు కథానాయకుడు అల్లు అర్జున్. గత ఐదేళ్లుగా 'పుష్ప' చిత్రాల కోసం గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో మాస్ లుక్‌లో ఉండిపోయిన ఆయన ఇప్పుడు దర్శకుడు అట్లీ సినిమా కోసం మరో కొత్త లుక్‌లోకి మారనున్నారు. వీళ్లిద్దరి కలయికలో రూపొందనున్న ఈ బహుభాషా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్ర పూర్వ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతుండగా.. తాజాగా ముంబయిలోని మెహబూబ్ స్టూడియోలో బన్నీపై లుక్ టెస్ట్‌తో పాటు కాన్సెప్ట్ ఫొటోషూట్ చేసినట్లు సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ భిన్న గెటప్పుల్లో కనువిందు చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే.

దీనికి తగ్గట్లుగానే ఈ కాన్సెప్ట్ ఫొటో షూట్‌లో అల్లు అర్జున్ పలు లుక్స్‌ను ప్రయత్నించినట్లు సమాచారం. దీంట్లో రగ్గడ్, స్లీక్, ఫ్యూచరిస్టిక్, ఔటర్ స్పేస్.. ఇలా పలు లుక్కులను పరీక్షించినట్లు తెలిసింది. త్వరలోనే వీటిలో నుంచి రెండు లుక్స్ ఫైనల్ చేసే అవకాశమున్నట్లు తెలుస్తోంది. సమాంతర ప్రపంచం, పునర్జన్మల కాన్సెప్ట్‌తో ముడిపడి ఉండే సైన్స్‌ఫిక్షన్ సినిమాగా ఇది ముస్తాబు కానున్నట్లు ప్రచారం వినిపిస్తోంది. దీనికోసం చిత్రబృందం ఓ కొత్త ప్రపంచాన్ని సృష్టించే పనిలో ఉంది. ఇందుకోసం హాలీవుడ్‌కు చెందిన ఓ ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థ రంగంలోకి దిగింది. అంతర్జాతీయ ప్రమాణాలతో భారీ బడ్జెట్‌తో నిర్మితం కానున్న ఈ సినిమా ఈ ద్వితీయార్ధంలోనే చిత్రీకరణ ప్రారంభించుకోనుంది.



## భారీ ప్రాజెక్ట్‌గా 'మహాభారతం'..

### ఆసక్తికర విషయాలు పంచుకున్న ఆమిర్ ఖాన్

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటున్నట్లు వెల్లడించారు.

"'మహాభారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నాను. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేను" అని తెలిపారు.

**సినీనటుడు మహేశ్‌బాబుకు ఈడీ నోటీసులు**

ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. "దీని విషయంలో బాధ్యతతోపాటు భయం కూడా ఉంది. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది. కాబట్టి, ఇది నాపై ఎంతో బాధ్యత పెంచింది. ఈ ప్రాజెక్ట్‌తో భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చూపించాలని అనుకుంటున్నా. ప్రతి భారతీయుడు గర్వపడేలా చేయాలనుకుంటున్నా" అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ రూ.1000 కోట్లతో రూపొందనున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి.

ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్ఠాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

## 'పెద్ది' షాట్.. క్రెడిట్ అతడికే: బుచ్చిబాబు

రామ్‌చరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న సినిమా 'పెద్ది'. కొన్ని రోజుల క్రితం ఈ మూవీ గ్లింప్స్ విడుదలైన సంగతి తెలిసిందే. అందులో రామ్‌చరణ్ క్రికెట్ ఆడే సీన్‌కు నెట్టింట విశేష స్పందన దక్కింది. ఆ షాట్ క్రీడా అభిమానుల్ని ఆకర్షించింది. దీంతో, అది పెద్ది షాట్‌గా ట్రెండ్ అయింది. ఆ విభిన్న ఆలోచన ఎవరిదో దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఫైట్ మాస్టర్ నవకాంత్ ఆ షాట్‌ను డిజైన్ చేశారని, అతడికే క్రెడిట్ ఇవ్వాలనుకుంటున్నానని అన్నారు. "గ్లింప్స్ రిలీజ్ రోజు నేను చరణ్ ఇంట్లోనే ఉన్నా. చిరంజీవి సర్ కూడా అక్కడే ఉన్నారు. ఆయనకు నచ్చుతుందా, లేదా? అని టెన్షన్ పడ్డా. చూశాక బాగుందని చెప్పారు. అది ఎప్పటికీ మర్చిపోలేని జ్ఞాపకం" అని పేర్కొన్నారు.

**రియలిం ఫిక్షనల్: బుచ్చిబాబు**

కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా ఫిక్షనల్ కథతో ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్టు బుచ్చిబాబు తెలిపారు. "నేనెప్పుడూ రూటెడ్ స్టోరీలనే చెప్పాలనుకుంటుంటా. ఆయా కథల్లోని ఎమోషన్, సంఘటనలకు ఎక్కువ మంది కనెక్ట్ అవుతారని భావిస్తా. కొవిడ్ కారణంగా.. నా తొలి సినిమా 'ఉప్పెన' థియేటర్లలో విడుదలవుతుందా, లేదా? అనే సందేహంలో ఉండేవాడిని.



ఆ సమయంలో చాలా చిత్రాలు నేరుగా ఓటీటీలో విడుదలయ్యేవి. ఒకవేళ నా మూవీ కూడా ఓటీటీలోనే రిలీజ్ అయితే నేను పరిశ్రమలో రాణించగలనా? అని టెన్షన్ పడేవాడిని. ఆ టైమ్‌లోనే 'పెద్ది' ఆలోచన వచ్చింది. స్క్రిప్ట్ పూర్తయిన తర్వాత సుకుమార్ సర్‌కు వినిపించా. బాగుందని చెప్పిన ఆయన రామ్‌చరణ్‌ను కలిసి ఆ స్టోరీ చెప్పమన్నారు. కాన్సెప్ట్, హీరో క్యారెక్టరైజేషన్ చరణ్‌కు బాగా నచ్చాయి. చిన్న కరెక్షన్స్ చెప్పి.. సినిమాకి వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు" అని తెలిపారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.



## ప్రకృతికి దగ్గర చేసే అలవాటు ఇది

అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచుకోవడమే తనకు ముఖ్యమంటోంది నటి సాయిపల్లవి. థియేటర్లలో కూర్చున్న ప్రేక్షకులు తన పాత్రల భావోద్వేగాలతో కనెక్ట్ కావడాన్ని అసలైన విజయంగా భావిస్తానని తెలిపింది. ఒకవేళ ఆ తర్వాత ఆ పాత్రలకు అవార్డులు దక్కాయంటే అదంతా బోనస్‌గానే అనుకుంటానని చెబుతోంది. "నేనెప్పుడూ నా పాత్రను ఎంచుకునేటప్పుడు కథలో లోతెంత ఉంది.. నా పాత్రలో బలమైన భావోద్వేగం ఉందా? లేదా? అన్నది చూసుకుంటా. నా పాత్రల ద్వారా ప్రేక్షకులకు నిజాయతీ గల కథల్ని చెప్పాలని నిత్యం తపన పడుతుంటా. నేను అనుకున్నట్లుగా ఆ పాత్రల తాలూకూ భావోద్వేగాలతో ప్రేక్షకులు కనెక్ట్ అయ్యారంటే అదే గొప్ప విజయంగా భావిస్తా. అందుకే నేనెప్పుడూ అవార్డుల కన్నా ప్రేక్షకుల ప్రేమను గెలుచుకోవడానికే తొలి ప్రాధాన్యమిస్తుంటా" అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తాను బీకీపింగ్ (తేనెటీగల పెంపకం) పట్ల ఆసక్తి పెంచుకున్నాని, ఈ కొత్త హాబీ తనకు ప్రకృతితో మరింత కనెక్ట్ అయ్యే అవకాశాన్ని ఇస్తోందని తెలిపింది. ఇక 'రామాయణ' చిత్రంతో హిందీలోకి అడుగు పెట్టనున్నందుకు ఉత్సాహంగా ఉందని.. సీత పాత్రలో నటించడం గౌరవంగా ఉందని చెప్పింది సాయిపల్లవి.

## రంగుల పండగకు మర్దానీ 3

మహిళల అక్రమ రవాణా.. కిడ్నాప్ లాంటి అంశాలతో రూపొంది మంచి హిట్ బొమ్మ అనిపించుకున్నాయి 'మర్దానీ' చిత్రాలు. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్‌ఫిల్మ్స్ నిర్మించిన ఈ సినిమాలు ఇప్పటికే రెండు భాగాలుగా విడుదలై ప్రేక్షకుల్ని మెప్పించాయి. తాజాగా ఈ ఫ్రాంచైజీలో 'మర్దానీ 3' రాబోతున్న సంగతి తెలిసిందే. బాలీవుడ్ సీనియర్ కథానాయిక రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో అభిరాజ్ మినావాల దీన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటున్న ఈ సినిమా విడుదల తేదీని ప్రకటిస్తూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫస్ట్‌లుక్‌ను పంచుకుంది చిత్రబృందం.

"మర్దానీ 3' కౌంట్‌డౌన్ ప్రారంభమవుతోంది. హెూలీ సందర్భంగా వచ్చే ఏడాది ఫిబ్రవరి 27న చెడుతో పోరాటం చేయడానికి శివానీ శివాజీ రాయ్ మీ ముందుకు రాబోతుంద"ని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో మరోసారి పోలీసు అధికారిణి శివానీ రాయ్ పాత్రలో కనిపిస్తూ.. చేతిలో గన్‌తో సినిమాపై అంచనాలను పెంచుతుంది.




## సినీనటుడు మహేశ్‌బాబుకు ఈడీ నోటీసులు



హైదరాబాద్: ప్రముఖ సినీనటుడు మహేశ్‌బాబుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. ఈనెల 27న విచారణకు హాజరుకావాలని అందులో పేర్కొంది. సాయిసూర్య డెవలపర్స్, సురానా ప్రాజెక్టు కేసుల్లో ఈడీ ఆయనకు నోటీసులు ఇచ్చింది. ఆ రెండు సంస్థలకు మహేశ్‌బాబు ప్రచారకర్తగా ఉన్నారు. పెట్టుబడులు పెట్టేందుకు ఆయన ఇన్‌ఫ్లుయెన్స్ చేశారనే అభియోగంపై ఈడీ నోటీసులు జారీ చేసింది. మహేశ్‌బాబుకు ఆయా సంస్థలు చెల్లించిన పారితోషికంపై ఆరా తీయనుంది.

## తమ్ముడు వస్తున్నాడు!

'తమ్ముడు'గా ప్రేక్షకుల్ని పలకరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నితిన్ . ఆయన.. సప్తమి గౌడ జంటగా నటించిన ఈ చిత్రాన్ని వేణు శ్రీరామ్ తెరకెక్కించారు. దిల్‌రాజు నిర్మించారు. లైలా కీలక పాత్ర పోషించింది. ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా జులై 4న థియేటర్లలోకి రానుందని సమాచారం. అక్క – తమ్ముడు అనుబంధాలతో అల్లుకున్న కథతో రూపొందిన చిత్రమిది. క్రీడా నేపథ్య అంశాలు మిళితమై ఉంటాయి. ఇందులో నితిన్ ఆర్చరీ ఆటగాడిగా సందడి చేయనున్నట్లు తెలిసింది. ఈ సినిమాకి అజనీశ్ లోక్‌నాథ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.



Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,